జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 143 విశాఖపట్నం | సోమవారం 07 ఫిబ్రవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఈ ప్రభుత్వం మీది

## పరిస్థితులు బాగుంటే మీ అందర్నీ మరింత సంతోషపెట్టేవాడిని: ఉద్యోగ సంఘాలతో సీఎం జగన్



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పీఆర్సీ సాధన సమితి సమావేశమైంది. మంత్రివర్గ ఉప సంఘంతో రెండు రోజులపాటు సుదీర్ఘంగా జరిగిన చర్చలు ఫలించడంతో పీఆర్సీ సాధన సమితి సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ప్రభుత్వం తమ కోరికలను మన్నించడంతో సమ్మెలోకి వెళ్లడం లేదని నేతలు ప్రకటించారు. చర్చలు సఫలం కావడంతో ఆదివారం సీఎం జగన్‌తో ఉద్యోగ సంఘాలు ప్రత్యేకంగా భేటీ అయ్యాయి. ఈ సందర్భంగా.. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఇంత మేలు చేసినందుకు సీఎం వైఎస్ జగన్‌కు ఉద్యోగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు.

**ఉద్యోగ సంఘాలతో సీఎం**

ఈ ప్రభుత్వం మీది. మీ సహకారంతో మంచి చేయగలుగుతున్నాను

ఆర్థిక పరిస్థితుల వల్ల, కరోనా ప్రభావం వల్ల మీరు ఆశించినంత రీతిలో ఇవ్వలేకపోవచ్చు

కాని ఎంతవేర వేలు చేయగలుగుతామో అన్నిరకాలుగా చేశాం

రాజకీయాలు ఇందులోకి వస్తే.. వాతావరణం దెబ్బతింటుంది

రాజకీయాలకు తావు ఉండకూడదు

ఏదైనా సమస్య ఉంటే.. అనామలీస్ కమిటీకూడా ఉంది

ఎప్పుడైనా మీరు మీ సమస్యలను చెప్పుకోవచ్చు

ఉద్యోగ సమస్యలపై మంత్రుల కమిటీ కొనసాగుతుంది

ఏ సమస్య ఉన్నా.. వారికి చెప్పుకోవచ్చు

ప్రభుత్వం అంటే ఉద్యోగులది

అంత దూరం పోవాల్సిన అసరం లేకుండా కూడా పరిష్కారం చేయొచ్చు

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోండి

నిన్న మంత్రుల కమిటీ నాతో టచ్‌లోనే ఉంది

నా ఆమోదంతోనే వీటన్నింటినీ కూడా మీకు(మిగతా 2లో..)

# ఉపాధ్యాయ సంఘాలను పరిగణనలోకి తీసుకుంటాం



- ప్రభుత్వ ఆధిపత్య ధోరణితో ఉద్యోగులకు ఊరట దక్కలేదు
- ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఆధిపత్య ధోరణితో ఉద్యోగులకు ఊరట దక్కలేదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీత భత్యాలకు సంబంధించిన డిమాండ్ల పరిష్కారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా ఆధిపత్య ధోరణిలోనే వెళ్లిందని ఆయన విమర్శించారు. ఫిట్మెంట్, గత హెచ్.ఆర్.ఏ. కొనసాగింపు, అశుతోష్ మిశ్రా నివేదిక ఇవ్వడం లాంటి ప్రధాన డిమాండ్లతో విజయవాడలో ఉద్యోగులు ఉవ్వెత్తున చేసిన భారీ ర్యాలీ ప్రతి ఒక్కరినీ ఆలోచింపచేసిందన్నారు. 'ఇవేవీ నెరవేరకుండానే... ఐ.ఆర్. హెచ్.ఆర్.ఏ., (మిగతా 2లో..)



## పంజాబ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చరణ్‌జిత్ సింగ్ చన్నీ..

పంజాబ్: పంజాబ్ పాలిటిక్స్‌లో ఉత్కంఠకు తెరపడింది. ఇన్నాళ్ల సస్పెన్స్‌కు తెరదించారు కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ. ఎట్టకేలకు పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ముఖ్యమంత్రి అభ్యర్థిని కాంగ్రెస్ ఆదివారం ప్రకటించింది. కాంగ్రెస్ ముఖ్యనేత ఎంపీ రాహుల్ గాంధీ లూధియానాలో వర్చువల్ ర్యాలీలో ప్రసంగిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీపై విశ్వాసం వ్యక్తం చేస్తూ ఆయన పేరును ప్రకటించారు. చన్నీజీ ముఖ్యమంత్రి అయ్యారని, ఆయనకు అహం లేదని, ప్రజల్లోకి వెళతారని రాహుల్ గాంధీ అన్నారు. నిరుపేద ఇంటి ముఖ్యమంత్రి కావాలని పంజాబ్ ప్రజలు చెప్పారని, పేదరికాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో, పంజాబ్‌ను అర్థం చేసుకుంటారని, పంజాబ్‌కు ఆ వ్యక్తి అవసరమని రాహుల్ గాంధీ అన్నారు. ఇది చాలా కష్టమైన నిర్ణయమని, అయినప్పటికీ పంజాబ్ ప్రజలు, కార్మికుల అభిమతం మేరకు చన్నీని ప్రకటిస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. (మిగతా 2లో..)

# ఇండియాలో నయా ట్రెండ్....

## ఇండియా మార్ట్ వారానికోసారి జీతం



ఢిల్లీ : అందరికీ శాలరీ అంటే ఎప్పుడొస్తుంది. చాలా మందికి అసలు ఇదొక ప్రశ్నా అని అనిపించొచ్చు. సరే మన దేశంలో ఎక్కువ కంపెనీలు ప్రతి నెలా ఒకటో తేదీన ముందు నెల వర్క్‌కు సంబంధించిన జీతాన్ని ఉద్యోగి అకౌంట్‌లో డిపాజిట్ చేస్తాయి. కొన్ని కంపెనీలు జీతాన్ని ఆ నెల చివరి రోజునే ఇచ్చేస్తాయి. కొన్ని కంపెనీలు మాత్రం ఒకటో తేదీ దాటిపోయాక ఆలస్యంగా కొన్ని రోజులకు జీతాలు వేస్తాయి. ఇది అందరికీ తెలిసిందే. మన దేశంలో జీతమంటే నెలకోసారి వస్తది. అంతే కదా!! కానీ ఈ ట్రెండ్‌ను మారుస్తూ మన దేశంలోని ఒక కంపెనీ సంచలన నిర్ణయం తీసుకుంది. కొత్తగా ఉద్యోగులకు వారానికోసారి (మిగతా 2లో..)

# పుష్ప రాజ్ ఐడియాలజీ నీ డిటో దింపేసిన అక్రమార్కులు

## గంజాయి స్మగ్లింగ్ లో నయా ట్రెండ్..



శృంగవరపుకోట : ఎర్రచందనం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటి స్మగ్లింగ్ అధికారులకు, పోలీసులకు సవాల్‌గా మారుతోంది. అధికారులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ..అక్రమార్కులు రోజుకో కొత్త తరహాలో అక్రమ దందాకు పాల్పడుతున్నారు. తాజాగా హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా ప్రభావంతో స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. సినిమాలో మాదిరిగానే విజయనగరం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా సాగిస్తూ అడ్డంగా బుక్కయ్యారు కొందరు కేటుగాళ్లు. వివరాల్లోకి వెళ్తే.. విజయనగరం జిల్లా శృంగవరపు కోట మండలం చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమానం కలగకుండా ఇండియన్(మిగతా 2లో..)

# పబ్లిక్ మీటింగ్స్‌కు ఎన్నికల కమిషన్ అనుమతి




ఢిల్లీ: కరోనా నేపథ్యంలో దేశ వ్యాప్తంగా పబ్లిక్ మీటింగ్స్‌ను కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఎన్నికల కమిషన్ పబ్లిక్ మీటింగ్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కరోనా కేసులు తగ్గడం, మరోవైపు ఎన్నికలు కూడా దగ్గర పడుతుండటంతో బహిరంగ సమావేశాలకు అనుమతి ఇచ్చింది. అయితే కొన్ని షరతులు మాత్రం విధించింది. ఇండోర్/అవుట్‌డోర్ సమావేశాలు/ర్యాలీలకు హాజరయ్యే వ్యక్తుల సంఖ్య ఇండోర్ హాళ్ల సామర్థ్యంలో గరిష్టంగా 50 శాతం మరియు 30 శాతానికి పరిమితం చేయబడాలనే షరతుకు లోబడి అవుట్‌డోర్ మీటింగ్/ఇండోర్ మీటింగ్‌లు/ర్యాలీలకు సంబంధించిన పరిమితులు (మిగతా 2లో..)




స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేద్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

### జై భీమ్!!

**డియర్ బహుజన లీడర్స్**

**ఇప్పటివరకు 16 అసెంబ్లీ నియోజక వర్గాలకు నియోజకవర్గ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. మీకు తెలిసిన బహుజన నాయకులు అసెంబ్లీ నియోజకవర్గాలు ప్రెసిడెంట్ గా నియమించడానికి అర్హులు అనుకుంటే తెలియపరచండి.**

**Sivabhagyarao bahujan**
**నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**
**Jaipuley JaiBahujan Jai Bharat**

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో యడవల్లి భూముల విషయంపై నిజ నిర్ధారణ కమిటీ వేస్తాం



చిలకలూరిపేట:(ప్రజా పాలన) పేదల అందవలసిన రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని నిఘా వ్యవస్థలు పని చేయడం లేదని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం ఆయన నివాస గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఇటీవలకాలంలో రేషన్ బియ్యం ఎక్కువగా పట్టు పడుతున్నాయని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో14 లక్షల 50 వేల రేషన్ కార్డులుఉన్నాయని, 13 లక్షల క్వింటాళ్ల రేషన్ బియ్యం సరఫరా జరుగుతుందని, దానిలో భాగంగా మూడు లక్షల క్వింటాళ్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతోందని అన్నారు. ఈ లెక్కన చూసుకుంటే పేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇదే రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు దగ్గర రూ.8లకు కొనుగోలు చేసి మిల్లుల ద్వారాగా రీసైక్లింగ్ చేసి అదే బియ్యని రూ.24 రూపాయలకు ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలిస్తారని అన్నారు. ఇటీవలకాలంలో చిలకలూరిపేట లో రేషన్ బియ్యం పట్టుబడ్డాయని నియోజకవర్గ వ్యాప్తంగా 12వేల క్వింటాళ్ల రేషన్ బియ్యం పంపిణీ జరగాల్సి ఉండగా దానిలో సుమారుగా 4,5వేల క్వింటాళ్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని, జిల్లా అధికారుల దాడుల్లో కొంతమేర బియ్యం పట్టుబడింది అని, మరో రెండు దంపుల రేషన్ బియ్యం ఉన్నాయని ఆయన ఆరోపించారు. దీని మీద ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ మద్యం చిలకలూరిపేట నియోజక వర్గంలో ఏరులై పారుతుందని, పది లారీలు తెప్పిస్తే అందులో ఒకటి మాత్రమే పట్టుకునే విధంగా చేసుకొని మిగతావి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. దీనిమీద నిఘా వ్యవస్థలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

**2013 భూసేకరణ చట్టం ప్రకారం యడవల్లి రైతులకు న్యాయం జరగాలి**

చిలకలూరిపేట మండలంలోని యడవల్లి రైతులకు2013 సేకరణ చట్ట ప్రకారం దళిత, గిరిజన రైతులకు న్యాయం జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎకరాకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా ఒక్కో కుటుంబానికి ఉన్న మూడు ఎకరాలు కలిపి రూ.25 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఆ పరిహారం కొంతమంది లబ్ధిదారుల కు అందలేదని రైతులు ఆరోపిస్తున్నారని తెలిపారు. మధ్యవర్తులు ఎవరైనా తీసుకున్నారా... లేక ఇంకా ఎవరైనా తీసుకున్నారా అనేది తేలాల్సి ఉందని, నాడు పాలాభిషేకం చేసిన వారే ఈరోజు రోడ్డెక్కి నిరసన తెలియజేస్తున్నారని, వారిని రానీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని, ప్రజాస్వామ్యంలో పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాల్సిన స్వేచ్ఛ ఉందని అన్నారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నిజ నిర్ధారణ కమిటీ వేస్తామని మాజీ మంత్రి పత్తిపాటి పేర్కొన్నారు.

**విద్యుత్ కోతలు, ఉద్యోగస్తుల పిఆర్సి పై స్పందించిన పత్తిపాటి**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వేసవి కాలం రాకముందే విద్యుత్ కోతలు విధిస్తున్నారని, విద్యుత్ కోతలు ఎన్ని రాష్ట్రాల తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. గత కొంత కాలంగా కోవిడ్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిశ్రమలు మూతపడ్డాయని, దానితో పాటు ప్రధాన వ్యవసాయ రంగం, ఇతర వ్యవస్థలు ఇబ్బందులు పడతారని అన్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూడాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి పైన ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, ఇతర అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సంతోషంగా లేరని అన్నారు. అధికారంలోకి రాగానే పిఆర్సి రద్దు చేస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి నాడు చేయలేకపోయారని, ఉద్యోగస్తుల తో చర్చలు జరిపిన అంతమాత్రాన సమస్య పరిష్కారం కాలేదని ఉద్యోగస్తులందరూ ఆవేదనతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

## ఈ ప్రభుత్వం మీది

(మొదటి పేజీ తరువాయి)

చెప్పడం జరిగింది

ఐ.ఆర్. ఇచ్చిన 30 నెలల కాలానికి గానూ, 9 నెలల ఐ.ఆర్‌ను. సర్దుబాటు నుంచి మినహాయింపు వల్ల రూ.5400కోట్లు భారం పడుతోంది

హెచ్.ఆర్.ఏ రూపంలో అదనంగామరో రూ.325 కోట్లు భారం పడుతోంది

అదనంగా భారం పడేది కాకుండా రికరింగ్ వ్యయం రూపేణా హెచ్.ఆర్.ఏ వల్ల రూ.800 కోట్లు, అడిషనల్‌క్వాంటమ్‌పెన్షన్, సీసీఏ రూపంలో మొత్తంగా రూ.1330 కోట్లు భారం పడుతోంది.

మొత్తంగా రూ.11,500 కోట్లు రికరింగ్‌గా భారం పడుతోంది. ఆర్థికంగా పడే భారం ఇది

మీకు తెలిసి ఉండాలనే ఉద్దేశంతో ఈ వివరాలు చెప్తున్నాను

రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా... మీరు ఈ ప్రతిపాదనలకు అంగీకరించినందుకు ధన్యవాదాలు. మనం ఒక్కటిగా కలిసి ముందుకు సాగుదాం

ఈ పరిస్థితులు ఈ మాదిరిగా ఉండకపోయి ఉంటే... మీ అందర్నీ మరింత సంతోషపెట్టేవాడిని

దురదృష్టవశాత్తూ అలాంటి పరిస్థితులు లేవు. రాష్ట్ర ఆదాయాలు బాగా పడిపోయాయి

మినిమం టైం స్కేలు వర్తింపు చేశాం, అన్నిరకాలుగా ఆయా జీతాలు పెంచాం

ఇలాంటి పరిస్థితుల్లో ఈ చర్చలు జరిగాయి

మీరు లేకపోతే నేను లేను. పారదర్శకంగా, అవినీతి లేకుండా బటన్ నొక్కి ప్రజలకు ఇవ్వగలుగుతున్నాను. ఇది మీ వల్లే సాధ్యపడుతోంది

భావోద్వేగాలకు పెద్దగా తావు ఇవ్వకండి. ఏదైనా సమస్య ఉంటే.. మీరు చెప్పుకోండి

రాబోయే రోజుల్లో సీపీఎస్‌మీద గట్టిగా పనిచేస్తున్నాం

అన్ని వివరాలూ తీసుకుని గట్టిగా పనిచేస్తున్నాం

వివరాలు ఖరారైన తర్వాత ఉద్యోగ సంఘాల నాయకులతో వాటిని పంచుకుంటాను

ఇవాళ మీరు కొత్తపద్ధతిలోతీసుకుంటున్న పెన్షన్ మంచిగా పెరిగేలా చూస్తాను

ఉద్యోగులకు ఎవ్వరూ చేయని విధంగా జగన్ చేశాడు అనే పరిస్థితిలోకి వెళ్లేలా.. రిటైర్ అయిన తర్వాత మీకు మంచి జరిగేలా ఆ దిశగా అడుగులు వేస్తున్నాం

భిన్నంగా ఎలా చేయాలో కూడా గట్టిగా ఆలోచనలు చేస్తున్నాం

అందులో మిమ్మల్ని భాగస్వాములను చేస్తాను

కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. దీనిపై ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నాం. అన్ని విషయాలు కూడా మీకు తెలియజేస్తాను

30వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇస్తున్నాం

సబ్జెక్టుల వారీగా టీచర్లను తీసుకువస్తున్నాం

అందరూ కలిసికట్టుగా భావితరాలకు మంచి రాష్ట్రాన్ని అందిద్దాం

ఎక్కడైనా కూడా తక్కువ చేస్తున్నాం అనిపించినప్పుడు.. అలా ఉండకూడదని కొన్ని చర్యలు తీసుకున్నాం

దీంట్లో భాగంగానే రిటైర్‌మెంట్‌వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాం

24 నెలల జీతం రూపేణా మరోచోట మంచి జరుగుతుందనే ఉద్దేశంతోమీరు అడగకపోయినా మేం చేశాం

అలాగే ఇళ్లస్థలాల విషయంలోకూడా మీరు అడగకపోయినా నిర్ణయం తీసుకున్నాం

ప్రభుత్వం ఎప్పుడూ మీతో ఉంటుంది. ఏ సమస్యపైనైనా చర్చకు సిద్ధం మీరు చెప్పేవి వినడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

## రాష్ట్రమంతా త్వరలో అంధకారంలోకి : డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.ప్రజాపాలన :బిరాష్ట్రమంతా త్వరలో అంధకారంలోకి వెళ్తుందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలో స్థానిక 29వ వార్డు నందు జరిగిన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న డా.చదలవాడ వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా త్వరలో అంధకారంలోకి వెళ్లిపోతుంది విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనుభవం లేని,ఎవరు చెప్పినా ముఖ్యమంత్రికి అర్థం కాదన్నారు. అనుభవం లేని వారిని సలహాదారులుగా పెట్టుకున్న జగన్ మనకు దొరకటం మన దౌర్భాగ్యం అని తెలిపారు.విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం రాష్ట్ర సంపద, నిధులను దోచుకోవడం,దాచుకోవడం కమీషన్లకు కక్కుర్తి పడడం వారి నైజమని, పక్క రాష్ట్రాలకు లేని విద్యుత్ కోత మన రాష్ట్రంలో ఎందుకు ఏర్పడిందన్నారు.కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బకాయిలు పడటం బొగ్గును నిల్వ చేయకపోవడంతో ఈ లోపం వచ్చిందన్నారు.ఇతర ఇతర ప్రాంతాల నుండి కమీషన్లకు కక్కుర్తిపడి ఎంత విద్యుత్ కొనుగోలు చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.మా నాయకుడు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు విద్యుత్ కోతలు అంటే ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలియదని, గ్రామాల్లో ఆరు గంటలు,పట్టణాల్లో మూడు గంటలు విద్యుత్ కోతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.అసెంబ్లీలో మా నాయకుడు దండం పెట్టి మరి ప్రాధేయపడ్డాడు త్వరలో విద్యుత్ కోతలతో అంధకారంలో మిగులుతుందని,విద్యుత్ కొనుగోలు చేయండి బొగ్గు నిల్వలు పెంచండి అని చెప్పిన పెడచెవిన పెట్టారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి స్మగ్లింగ్ లో నయా ట్రెండ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయిల్ ట్యాంకర్‌లో గంజాయిని అక్రమంగా తరలించే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అరకు నుండి హైదరాబాద్ తరలిస్తున్న సుమారు రెండు వేల కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తొలుత పోలీసు తనిఖీలు పసిగట్టిన స్మగ్లర్లు తడబడ్డారు. దాంతో పోలీసులకు వారి కదలికలపై అనుమానం రావడంతో వెంటనే ట్యాంకర్‌ను తనిఖీ చేశారు. దీంతో గంజాయి వ్యవహారం గుట్టురట్టు అయ్యింది. వెంటనే అలర్టైన స్మగ్లర్లు గంజాయి తరలిస్తున్న ట్యాంకర్‌ని విడిచి పెట్టి వారంతా పరారయ్యారు. గంజాయిని స్వాధీనం చేసుకున్న శృంగారపు కోట పోలీసులు, నిందితుల కోసం గాలింపు చేపట్టారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పంజాబ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా చరణ్‌జిత్ సింగ్ చన్నీ..

(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో, పేరు ప్రకటన తర్వాత, చరణ్‌జిత్ సింగ్ చన్నీ మాట్లాడుతూ.. పంజాబ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. నాకు ధైర్యం కావాలి, ప్రజల బాగోగులు కావాలి, నాతో పాటు పంజాబ్ ప్రజలు, మీరందరూ కావాలి, అప్పుడే నేను ఈ యుద్ధం చేయగలను అని చన్నీ చెప్పారు. అదే సమయంలో, నేను ఎప్పుడూ తప్పు చేయను అని చన్నీ స్పష్టం చేశారు. తప్పుడు డబ్బు ఇంటికి రానివ్వను, పారదర్శకత మాత్రమే ఉంటుంది. పంజాబ్‌ను బంగారంగా చేస్తాను. పంజాబ్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ, జాఖర్ సాహిబ్ నాయకత్వంలో పంజాబ్‌ను ముందుకు తీసుకెళ్తానని చన్నీ అన్నారు.

## యువతరానికి రషీద్ ఆదర్శం, స్ఫూర్తిదాయకం

**శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**




నరసరావుపేట. ప్రజాపాలన :అండర్ 19 వరల్డ్ కప్ ఫైనల్ లో భారత జట్టు గెలుపొందడం చాలా సంతోషకరంగా ఉందని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విజయంలో వైస్ కెప్టెన్ షేక్ రషీద్ కీలక పాత్ర పోషించారని అన్నారు. సెమీ ఫైనల్స్ లో 94 పరుగులు, ఫైనల్స్ లో హాఫ్ సెంచరీ చేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు అని ప్రశంసిచారులిషేక్ రషీద్ తల్లిదండ్రుల స్వస్థలం గుంటూరు జిల్లాలోని, ప్రత్తిపాడు మండలం, పాత మల్లాయ పాలెం. వృత్తి రిత్యా వీరు నరసరావుపేట నియోజకవర్గంలోని, రొంపిచర్ల మండలంలోని, బుచ్చిపాపన్న పాలెంలో స్థిర పడ్డారని, రషీద్ విద్యాభ్యాసం నరసరావుపేట పరిధిలోనే కొనసాగుతుందని వారి తల్లిదండ్రులు వివరించారు. రషీద్ అమ్మమ్మ-తాతయ్యలకు తాను ఆపరేషన్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదరికంలో ఉన్నా కానీ రషీద్ ను వారి తల్లిదండ్రులు చాలా ప్రోత్సహించి ముందుకు నడిపించారని తెలిపారు.లిబాలిషా ఆటోమొబైల్ షాప్ లో పనిచేస్తూ.. ఎన్నో వ్యయప్రయాసలు పడి తన కుమారుని రోజు బండిమీద 12 కిలోమీటర్లు తీసుకెళ్లి విద్యాభ్యాసం చేయించారని దీంతో పాటు ఆంధ్ర క్రికెట్ అకాడమీ-మంగళగిరి శిక్షణ ఇప్పించారు తెలిపారు.లిపేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని..నిర్దిష్ట లక్ష్యం, పట్టుదల, మక్కువ, శ్రమ ఉంటే సాధించలేనిది ఏమి ఉండదని షేక్ రషీద్ నిరూపించాడని, ఇతను యువతకు ఆదర్శంగా రషీద్ నిలిచారాని కొనియాడారు.రషీద్ కుటుంబం నరసరావుపేట రాగానే ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రషీద్ చాలా మంది యువ క్రికెటర్లకు ఆదర్శం అని.. నరసరావుపేట నుంచి మరింత మంది దేశానికి ప్రాతనిధ్యం వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కళ్యాణ మండపం పున ప్రారంభం, వంటశాల భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న శాసన సభ్యులు సింహాద్రి



అవనిగడ్డ మోపిదేవి మండలం: మోపిదేవి మండల పరిధిలోని కె కొత్తపాలెంలో కళ్యాణ మండపం పున ప్రారంభం, వంటశాల భూమి పూజ కార్యక్రమాలలో అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.మత్తి వెంకట రామారావు కళ్యాణ మండపాన్ని సింహాద్రి పున ప్రారంభించారు. అలాగే మత్తి వెంకట రామారావు – వెంకట గోవర్ధనమ్మల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న వంటశాలకు సింహాద్రి భూమి పూజ చేశారు.వి.ఆర్.ఓ మత్తి గోపాలకృష్ణ, పి.ఏ.సి.యస్ మాజీ అధ్యక్షులు పూషడపు రాఘవేంద్రరావు లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.కళ్యాణ మండపం ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు, కె.డి.సి.సి బ్యాంక్ జిల్లా మాజీ డైరెక్టర్ ముద్దినేని చంద్రరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ మత్తి వెంకట రాజా చంద్, యం.పి.టి.సి సభ్యులు మత్తి లత, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, పి.ఏ.సి.యస్ అధ్యక్షులు తుటారం కృష్ణ, యస్.వి.యల్ క్రాంతి విద్యా సంస్థల అధినేత దుట్టా ఉమామహేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు పోలిమెట్ల వెంకటేశ్వరరావు, చందన సుబ్బారావు, వేణుగోపాల స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు మత్తి రాం ప్రసాద్, మత్తి వంశీ, మత్తి శివ నందేశ్వరరావు, దుట్టా అమర్ చంద్, తూటారం గురు ప్రసాద్‌లతో పాటు పెద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాలను పరిగణనలోకి తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ రికవరీని పాక్షికంగా చేసినా సరే సమ్మె ఉపసంహరించుకొని, ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పాల్సిన పరిస్థితిని పి.ఆర్.సి. స్టీరింగ్ కమిటీ నాయకులకు ప్రభుత్వం కల్పించింది. ఈ ఉపసంహరణ ప్రకటనపై ఉపాధ్యాయ సంఘాలు విభేదించిన విషయాన్ని, వారు ప్రస్తావిస్తున్న అంశాలను జనసేన పరిగణనలోకి తీసుకొంటుంది. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన ఉద్యోగ వర్గంపట్ల జనసేన పార్టీ సానుకూల దృక్పథాన్ని కనబరుస్తూ, వారి భావోద్వేగాలకు విలువ ఇస్తుంది..' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## పుష్ప రాజ్ ఐడియాలజీ నీ డిటో దింపేసిన అక్రమార్కులు

(మొదటి పేజీ తరువాయి)

జీతం చెల్లించే పాలసీని ఎంచుకుంది. అమెరికా సహా కొన్ని విదేశాల్లో ఉన్న విధానాన్ని మన దేశానికి కూడా పరిచయం చేస్తున్న ఆ కంపెనీ.. దేశీయ బీ టూ బీ ఈ కామర్స్ సంస్థ ఇండియా మార్ట్.

## పబ్లిక్ మీటింగ్స్‌కు ఎన్నికల కమిషన్ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

మరింత సడలించింది ఎన్నికల కమిషన్.అయితే రోడ్‌షోలు, పాదయాత్రలు, సైకిల్/బైక్/వాహనాల ర్యాలీలు మరియు ఊరేగింపులపై నిషేధం ముందులాగానే ఉంటుందన్నారు. ఇంటింటికీ ప్రచారం కోసం అనుమతించబడిన గరిష్ట సంఖ్యలో వ్యక్తుల సంఖ్య 20గా నిర్ణయించబడింది. రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల మధ్య ప్రచారంపై నిషేధం కూడా మునుపటిలానే కొనసాగుతుందని ఈసీ పేర్కొంది. ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయడానికి ఎన్నికల సంఘం శనివారం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శితో సమావేశం నిర్వహించిన తర్వాత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.దేశంలో కోవిడ్ కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. దేశంలో నమోదైన మొత్తం కేసుల్లో పోలింగ్ జరగనున్న రాష్ట్రాల్లో కూడా తక్కువగా నమోదు అవుతున్నాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కమిషన్‌కు తెలియజేసింది. అయితే బహిరంగ సమావేశాలు.. నిర్వహించే ప్రాంతాల్లో ఎంతమంది హాజరు అవ్వాలి? ఏంటి అన్న వివరాలు మాత్రం జిల్లా యంత్రాగమే నిర్ణయిస్తుందని రాజకీయా పార్టీలకు ఈసీ తెలిపింది. ఈనెల దేశ వ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సమరం నెలకొంది. దేశంలో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల సమరం నెలకొంది. యూపీలో ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 10,14,20,23,27 మార్చి 3 ఏడు తేదీల్లో ఒటింగ్ జరగనుంది. ఉత్తరాఖండ్, గోవాలో ఫిబ్రవరి 14న ఎన్నికలు జరగనున్నాయి. మణిపూర్‌లో ఫిబ్రవరి 27 మార్చి 3న ఎన్నికలు జరగనున్నాయి. పంజాబ్‌లో ఫిబ్రవరి 20న ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇక మార్చి 10 ఎన్నికల కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటించనున్నారు.

## గాన కోకిల లతా మంగేష్కర్ కన్నుమూత

ముంబై: లెజెండరీ సింగర్ లతా మంగేష్కర్ (92) ఇక లేరు. ముంబై బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో ఈ ఉదయం 8గం.12ని. తుదిశ్వాస విడిచినట్లు సమాచారం. గత 29రోజులుగా ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. గత నెల 8వ తేదీన కరోనాతో ఆమె ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ఆపై కరోనా నుంచి రికవరీ అయిన ఆమె.. వెంటిలేటర్‌పై కొన్నాళ్లు చికిత్స పొందారు. ఈ క్రమంలో ఆమె కోలుకుంటున్నట్లు వైద్యులు ఈమధ్యే ప్రకటించారు కూడా. అయితే పరిస్థితి విషమించడంతో ఆమెకు మళ్లీ వెంటిలేటర్ మీదే చికిత్స అందించారు.

# విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి




విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి: గోసాల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి జగన్నాథ రెడ్డి మృతిపై సమగ్ర విచారణ నిర్వహించి కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీ డీ ఎస్ యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ విభాగం వద్ద ధర్నా జరిగింది. అనంతరం ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ) కు వినతిపత్రం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎ. రవిచంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శివారెడ్డి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ లు మాట్లాడుతూ– విద్యార్థి జగన్నాథ రెడ్డి మృతికి కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. మార్కులు, ర్యాంకుల కోసమే విద్యార్థులపై కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల ఒత్తిడికి గురి చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థి మానసిక స్థితి బాగోలేనప్పుడు గుర్తించాల్సిన బాధ్యత కళాశాల యాజమాన్యం పై ఉంటుందన్నారు. లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మానసిక హింసకు గురి చేస్తున్నాయన్నారు. శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కళాశాలల్లో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రొఫెసర్ నీరదారెడ్డి, చక్రపాణి కమిటీల సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు యథేచ్ఛగా తరగతులు, స్టడీ అవర్స్ పేరుతో విద్యార్థులను హింసిస్తున్నాయన్నారు. కార్పొరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించాలని కోరారు. పదేపదే విద్యార్థుల ఆత్మ హత్యలు జరుగుతున్నా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు, ప్రభుత్వం తగినంతగా స్పందించడం లేదని విమర్శించారు. శాఖాపరమైన విచారణ నిర్వహించి గోశాల శ్రీ చైతన్య కళాశాల పై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సోమేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం. సాయి, పీ డీ ఎస్ యూ నగర అధ్యక్షులు ఐ. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ను మర్యాద పూర్వకంగా కలసిన నగర మైనార్టీ నాయకులు



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి: రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజాని ఆయన స్వగృహం రాజమండ్రి స్థానిక ప్రకాష్ నగర్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన రాజమహేంద్రవరం అర్బన్ వైయస్సార్సీపిమైనార్టీ ముస్లిం నాయకులు. స్టేట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఏ 1 నయీమ్, పార్లమెంటరీ మైనారిటీ కన్వీనర్ ఎం.డి ఆరిఫ్, రాజమండ్రి వైస్సార్సీపీ అర్బన్ మైనార్టీ సెల్ కన్వీనర్ సయ్యద్ రబ్బాని ,మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.డి అరిఫుల్లా ఖాన్, 7వ వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జ్ సయ్యద్ గౌస్, రాజమండ్రి ప్రధాన కార్యదర్శి ఎస్ ఖాన్ ,మాజీ స్టేట్ మైనార్టీ కార్యదర్శి ఎస్ కె అహ్మద్ ,సీనియర్ నాయకులు లాయర్ ఆరిఫ్, సయ్యద్ ఉమర్, ఎస్ కె. రబ్బాని, తాజ్ మొహిద్దిన్. అదిల్ పాషా తదితరులు వీరిని కలిసిన వారిలో ఉన్నారు.

## దళిత గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



రాజమండ్రి( రూరల్ )ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ నియోజవర్గం బొమ్మూరు లో ఈరోజు మూడు ట్రాక్టర్లను ఆకుమర్తి చిన్నా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ బడుగు వికాస పథకంలో 45 శాతం సబ్సిడీ దళిత గిరిజనులకు వస్తుందని దీన్ని దళిత గిరిజన రైతులు అందరు కూడా ఉపయోగించుకోవాలని అలాగే బ్యాంకులను ఇండస్ట్రీలను అనుసంధానం చేస్తూ ఈ వాహనాలను ఇప్పించడం జరిగింది అని, బ్యాంకులు ఇచ్చిన లోన్ లను ఉపయోగించుకుని సకాలంలో రుణాలను చెల్లించి మీరు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన విజ్ఞప్తి చేశారుభవిష్యత్తులో ఇంకా ఇతర వాహనాలను ఇప్పించడానికి బ్యాంకులను కోఆర్డినేట్ చేసి నా వంతు సహకారం అందిస్తానని దీనికి ఎవరికి ఇటువంటి కమిషన్లు గాని ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని ఆకుమర్తి అన్నారు మాదిగలు ముఖ్యంగా రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అందులో ముందుగా ముగ్గురికి యొక్క వాహనాలను ఇప్పించడం జరిగిందని అన్నారు దళిత గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే నా యొక్క తపన అని ఆ యొక్క భాగంగానే ఈరోజు ఈ ట్రాక్టర్ లను ఇప్పించి మాదిగలకు అండగా నిలబడడం జరిగిందని భవిష్యత్తులో మాదిగలకు ఎలాంటి సహకారం కావాలన్నా వారికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో చదువుల పండుగ మహోత్సవం



పి గన్నవరం: ప్రజా పాలన ప్రతినిధి: పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి లో చదువుల పండగ మహోత్సవంలో భాగంగా అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో సప్తనదీ జలాభిషేక లక్ష కలముల వితరణ మహోత్సవం– చదువుల పండుగ 2022 మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన ఆదివారం శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో లక్ష కలముల వితరణ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అభిషేకం లో ఉంచిన కలములు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస రావు , స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, అంబాజీపేట మార్కెట్ యార్డ్ చైర్మన్, విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు, జెడ్ పి టి సి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్నెస్పీ కెనాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి

**పూర్తిస్థాయి నీటిమట్టం సరఫరా చేయాలని అధికారుల సూచన**
**ఎన్నెస్పీ సీఈ, డీఈలతో మాట్లాడిన ఎమ్మెల్యే**
**24 గంటల్లో నీటి శాతం పెంచుతామని అధికారుల వెల్లడి**



పర్చూరు : యద్దనపూడి మేజర్ వలపర్ల శివారు రాంకూర్ ఎన్నెస్పీ కెనాల్‌ను, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందరరేగా అక్కడ ఉన్న ఎన్నెస్పీ జే.ఈ.సుధీర్‌తో మాట్లాడారు. పంటలు పూత కాత దశలో ఉన్నాయని, చివరిభూముల్లో సైతం నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అతివృష్టి, అనావృష్టి వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. నీటి లెవెల్ తక్కువగా ఉందని, పూర్తిస్థాయి నీటిమట్టం నీరు అందించా లన్నారు. వెంటనే ఎన్నెస్పీ సిఈ, డిఈలతో ఫోన్ లో మాట్లాడారు. పంటలు చేతికొచ్చే దశలో ఉన్నాయని నీటి నిల్వలు ఉన్నందున రైతాంగా నికి నిరంతరాయంగా నీరందించాలని సూచించారు. దీనికి స్పందించిన వారు 24గంటల్లో నీటిశాతాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు.

## సత్తెనపల్లి కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి



సత్తెనపలి ప్రజాపాలన : వావిలాల ప్రజ్వలన సంస్థ ఆధ్వర్యంలో అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా పల్నాడు జిల్లా ప్రకటన చేసి ఉన్నారు. ఈ నేపధ్యంలో సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలను కలిపి సత్తెనపల్లి కేంద్రంగా రేవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు తీర్మానించారు. ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్ళేందుకు కమిటీ నిర్ణయించారు. కన్వీనర్ గా బండి పూర్ణచంద్రరావు(జనవారధి చంద్ర)ను,అన్ని పార్టీల నుండి ఇద్దరు చొప్పున కమిటీ సభ్యులను నిర్ణయించారు. ఈ సమావేశంలో పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, అన్ని సంఘాల నేతలతో కలిసి మరో సమావేశం నిర్వహించాలని సూచించారు. వివిధ పార్టీల నేతలు తమ అభిప్రాయాలను తెలియజేసారు. రెవిన్యూ డివిజన్ సాధనకు తమ పూర్తి మద్దత ఉంటుందని చెప్పారు. సమావేశంలో..టిడిపి నుండి మాజీ శాసనసభ్యులు వైవి ఆంజనేయులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకురాలు భీమినేని వందనాదేవి,మైనార్టీ నాయకులు సయ్యద్ పెద కరిముల్లా, మస్తాన్ వలి,బత్తుల చంద్రశేఖర్,పచ్చల నాగేశ్వరరావులు...బిజెపి... పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు,నరసరావుపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టా శంకరరావు,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి సాంబశివరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు, రాజేశ్వరి, రూరల్ అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు,సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి నరిసెటి వేణుగోపాల్, ప్రజా నాట్యమండలి నియోజకవర్గ కార్యదర్శి వల్లెం చెన్నకేశవ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, పి యిర్మియా, ఎస్ టీయూ రాష్ట్ర కార్యదర్శి సుభాని, విఆర్వో ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, సిపిఐ పెదకూరపాడు కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు,సిపిఎం కార్యదర్శి పెండ్యాల మహేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, ఎపి ఎన్జీవోస్ సత్తెనపల్లి తాలూకా అధ్యక్షుడు పెండెం మనిరావు,ఎడ్యుకేట్ ది సొసైటీ అధ్యక్షుడు అన్సారీ, తదితరులు ఉన్నారు.

## బిర్యానీ వాలా ను ప్రారంభించిన జక్కంపూడి గణేష్ ,పెంకే సుధారాణి

**కస్టమర్లకు మంచి రుచికరమైన ఫుడ్ అందించాలి**
**మరింత అభివృద్ధి చెందాలి ఆకాంక్ష**



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి:రాజమండ్రి స్థానిక నగర బైపాస్ రోడ్ నందు బోను పండు,రజాక్ సంయుక్త ఆధ్వర్యంలోనూతనంగా వ్యాపార సంస్థ బిర్యాని వాల సెంటర్ ను వైస్సార్సీపీ యువ నాయకులు జక్కంపూడి గణేష్ మరియు 14 వార్డ్ వ వార్డ్ మాజీ కార్పొరేటర్ పెంకే బాపన సుధారాణి సురేష్ కుమార్ వీరి చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. అనంతరం గణేష్ మాట్లాడుతూ ఈ నూతన వ్యాపార సంస్థ మరింత అభివృద్ధి చెంది కస్టమర్ల ఆదరాభిమానాలు పొందాలని ఆశీర్వదించారు. సుధారాణి మాట్లాడుతూ వారి వ్యాపారం మరింత దినదినాభివృద్ధి చెంది,కస్టమర్లకు మంచి రుచికరమైన ఫుడ్ అందించాలి,వీరి ఇద్దరికి దేవుని ఆశీస్సులు కలగాలని కోరు కుంటున్నాము అని ఆమె ఈ సందర్భంగా అన్నారు. మొదటి కొనుగోలు పెంకే సురేష్ కుమార్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అరిఫ్,సయ్యద్ రబ్బానీ,అరిపుల్లా ఖాన్,బుద్దాలరాజు, రాజేష్,టి.డి.పి నాయకులు పార్లమెంటరీ సెక్రటరీ బంగారు నాగేశ్వరరావు, బాబ్జి,ఈతలపాక రవి,చంద్రమళ్ళ రాజు మాస్టర్,జొన్నడ విల్సన్,కిల్లంపల్లి రాజు,మహేష్ చింతపల్లి,గణేష్,ఆంధ్రనగర్ సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం జోలికొస్తే కేసీఆర్ కు పతనం తప్పదు...



శృంగవరపుకోట:ప్రజాపాలన ప్రతినిధి: రాజ్యాంగం జోలికొస్తే కేసీఆర్ కు పతనం తప్పదని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు కొత్తలి గౌరి నాయుడు హెచ్చరించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగాన్ని నిర్మించాలన్న కెసిఆర్ వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తూ రాజ్యాంగం పైన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని నిరసన తెలుపుతూ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని రామన్నపేట దళిత కాలనీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ. రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం చిన్న రాష్ట్రాలు సిద్ధించాలన్న. అభివృద్ధి చెందాలన్నా. భారత రాజ్యాంగం ప్రకారమే సాధ్యమని గ్రహించిన కెసిఆర్. ఉద్యమించి. స్వరాష్ట్రం సాధించుకుని. తర్వాత ఆ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర సాధన సాధ్యమైందని నాడు తెలిపిన కేసీఆర్. నేడు రాజ్యాంగాన్ని మార్చాలని అనడం వెనుక మనువాద శక్తులు పావులు కదుపుతున్నాయని దళితుల బతుకులు చిద్రం చేయాలనే కుట్రపూరితమైన ఆలోచనలు మానుకోవాలని భారత రాజ్యాంగాన్ని నూటికి నూరు శాతం అమలు చేస్తే దళితులు ఎక్కడ బాగుపడతారన్న కుల్లి బుద్ధితో పేదవాళ్లకు వరంగా ఉన్న ఈ చట్టాలను తుంగలో తొక్కి రాజ్యాంగాన్ని మార్చాలని అనడం సరైనది కాదు అని అన్నారు. కెసిఆర్ రాజ్యాంగంపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఆర్థర్ కాటన్ గోదావరి జిల్లా సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి :స్థానిక సరస్వతి ఘాట్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిజాల బాబు అధ్యక్షతన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి జిల్లా సాధన సమితి రౌండ్ టేబుల్ సమావేశం నగర ప్రముకులచే సమవేసం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు సూర్యప్రకాశరావు పాల్గొని మనం అందరం కూడా మన రెండు గోదావరి జిల్లాల ప్రజలు మహానుభావులు అపర భగీరథుడు గా పేరొందిన సర్ ఆర్థర్ కాటన్ మనం అందరం ఋణ పడి ఉన్నామని ,మన జిల్లాకు కాటన్ పేరు పెట్టడం మనందరి బాధ్యత అని రౌతు అన్నారు.

### క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి



పర్చూరు : క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, నాయకులు కార్యకర్తలతో కలిసి, సమిష్టిగా కృషి చేయాలని, బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. నూతనంగా నియమితులైన బాపట్ల పార్లమెంట్ ఎస్టీసెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీనివాస్, లీగల్‌సెల్ అధ్యక్షులు బత్తుల.రామకోటయ్య, ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్ లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిశారు. ఎమ్మెల్యే ఏలూరికి పుష్పగుచ్చం అందజేసి, మర్యాదపూర్వకంగా సన్మానించి, తమపై నమ్మకంతో పదవులు అప్పచెప్పినందుకు, ఆ పదవులవిలువ మరింత పెరిగేలా, పార్టీఅభ్యున్నతికి కృషిచేస్తామని, ఈ సందరరేగా వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

PAY BACK TO SOCIETY SNEHA CLUB

**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

INVESTORS AMONGST MEMBERS SNEHA MACS

**గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.**

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 07, ఫిబ్రవరి 2022

## పురోగతికి ఇది బూస్టర్ బడ్జెట్

ఆర్థిక సంక్షోభ సమయంలోనూ బడ్జెట్‌లోని ఉద్దీపనల ప్రణాళికల లక్ష్యాన్ని కూడా మించి భారత్ గత రెండేళ్లుగా సత్ఫలితాలను పొందగలుగుతోందంటే కారణం దేశాన్ని నడిపిస్తున్నవారి దృఢత్వం. బడ్జెట్‌పై ఎవరెన్ని విమర్శలు చేసినా, లెక్కల ఎక్కువ తక్కువల నుంచి నిరాశాపూరితమైన అర్థతాత్ప ర్యాలను ఎత్తి చూపినా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రానున్న పాతికేళ్లలో భారత్ వందేళ్ల స్వాతంత్ర్య గమనాన్ని అభివృద్ధిపథంలోకి వేగవంతం చేసే భవిష్యత్ ప్రణాళికే ఈ బడ్జెట్. కరోనా ప్రభావ పర్యవసానాల నుంచి దేశాన్ని ముందుగానే భద్రతా వలయంలోకి తప్పిం చడం, అభివృద్ధిని కుంటపడ నివ్వని విధంగా స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడం అనే రెండు అంశాలపై తాజా కేంద్ర బడ్జెట్ చక్కని సమతుల్యతను పాటిం చింది. కరోనా తన అనూహ్యమైన ఉత్పరివర్తనలతో ప్రపంచ దేశా లతో పాటు భారత్‌నీ లాక్‌డౌన్‌లోకి నెట్టేసిన నేపథ్యంలో మిగతా దేశాల మాదిరిగానే మనమూ ఈ విపత్తువంటి పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అనుగుణంగా రెండు వార్షిక బడ్జెట్‌లకు, మధ్యమధ్య కొన్ని చిన్నతరహా బడ్జెట్‌లకు రూపకల్పన చేసుకున్నాం. సహజంగానే ఈ అత్యయిక స్థితిలో సంపన్న దేశాలు తమ బడ్జెట్‌లలో భారీ ఉద్దీపన ప్రణాళికలను ఏర్పరచుకున్నాయి. భారత్ కూడా అదే బాటలో ఆర్థికపరమైన స్థిర నిర్ణయాలకు మొగ్గు చూపింది.రెండేళ్లు గడిచినా నెమ్మదించని కరోనా... సంపన్న దేశా లను సైతం అప్పుల పాలు చేసింది. యావత్ ప్రపంచ పురోగతి మార్గాలు మూసుకుపోయాయి. ద్రవ్యోల్బణం ఆయా దేశాలను వరదలా ముంచెత్తింది. అదే సమయంలో భారత్... ప్రపంచం లోనే అతి వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఈ ఏడాది 9.2 శాతం స్థూల జాతీయోత్పత్తిని సాధించే దిశగా పయని స్తోంది. కఠినమైన ఈ ఆర్థిక సంక్షోభ సమయంలోనూ బడ్జెట్ లోని ఉద్దీపనల ప్రణాళికల లక్ష్యాన్ని మించి కూడా సత్ఫలితా లను భారత్ పొందగలుగుతోందంటే కారణం... దేశాన్ని నడిపి స్తున్నవారి దృఢత్వం, వారి తిరుగులేని అధినాయక ఆర్థిక దిశా నిర్దేశకత్వమే! గత రెండేళ్లుగా భారత్ అనుసరిస్తూ వస్తున్న చురుకైన విధానాల రూపకల్పన, వస్తు సేవల సరఫరాలను పెంపొందిం చేలా తీసుకువచ్చిన సంస్కరణలు వర్తమాన ఆర్థిక స్థితికి పటిష్ఠ మైన పునాదిని అందించాయి. 2047 నాటికి వందేళ్ల స్వాతంత్ర్యం వైపు భారతదేశాన్ని తీసుకెళ్లే పాతికేళ్ల 'అమృత కాల' జవ, జీవనయాన మార్గాన్ని సుగమం చేశాయి. ఆర్థిక అవ రోధాలను, అంతరాయాలను వినూత్న ఆవిష్కరణలతో నెగ్గుకు వచ్చేందుకు భారత ప్రధాని దర్శించిన 'ఆత్మనిర్భర భారత్' ప్రపంచ దేశాలకు కూడా దారి చూపగలిగినంతటి శక్తిమంత మైనది. ఈ దార్శనికతకు కొనసాగింపుగానే భారత సమ్మిళిత, స్థిరాభివృద్ధి కోసం 2022 23 బడ్జెట్‌కు సూత్రకల్పన జరిగింది. ఇందులో భావి భారత నిర్మాణానికి పునాది స్తంభాలుగా కనిపి స్తున్న కొన్ని ముఖ్యాంశాలను నేను ఇక్కడ ప్రస్తావించదలిచాను. ఒక పార్టీ నాయకుడిగా కాక, ప్రజాహితాన్ని ఆశించే ఒక పరిశీల కుడిగా బడ్జెట్‌లోనే నేను నాలుగు అంశాలను తరచి చూశాను.మొదటిది మూలధన వ్యయం. భారతదేశ మధ్యకాలిక వృద్ధిని ప్రగతిపథంలో పైపైకి పురోగమింపజేసే శక్తి.. నిరంత రాయంగా కొనసాగే స్థిరత్వమే. ఆ స్థిరత్వాన్ని కల్పించే మౌలిక సదుపాయాల వ్యయానికి గత ఏడాది బడ్జెట్‌లో జరిగిన భారీ కేటాయింపులు తాజా బడ్జెట్‌లో గణనీయంగా అపూర్వ రీతిలో రూ. 7.5 లక్షల కోట్లు అయి, 35.4 శాతం పెరిగాయి. ఇదే ఊపులో గతిశక్తి బృహత్ ప్రణాళికలో ఒక భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించే 1.5 ట్రిలియన్ డాలర్ల జాతీయ మౌలిక సదుపాయాల వ్యవస్థకు ఈ బడ్జెట్ ప్రాధాన్యం ఇచ్చింది. అనుసంధాన పరిధిలోకి వచ్చే విద్య, రక్షణ, వాణిజ్య రంగాలపైన కూడా గతిశక్తి సానుకూల ప్రభావం, ప్రయోజనం ఉంటాయి. రెండవది డిజిటైజేషన్. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంభ వించగల మార్పులు, పరిణామాలకు అనుగుణంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని పునఃపరిశీలించుకునేందుకు అవసర మైన ముఖ్యమైన పనిని తాజా బడ్జెట్ నిర్దేశించుకుంది. దేశ ఆర్థిక వ్యవస్థను డిజిటల్ కరెన్సీతో బలోపేతం చేసే ఈ అద్భుతమైన ఆలోచన మోదీ ప్రగతిశీల భావజాలం నుంచి ఆవిర్భవించిందే! దీంతో భారత్ ప్రపంచంలోనే డిజిటల్ కరెన్సీ కలిగిన అతి పెద్ద దేశాలలో ఒకటిగా అవతరించినట్లయింది. పెట్టుబడిదారుల ప్రయోజనాలకు డిజిటల్ కరెన్సీ గట్టి రక్షణను ఇస్తుంది. ఆన్‌లైన్ మోసాల నుంచి భద్రతనిస్తుంది. మనీ లాండరింగ్‌ను నిరోధిస్తుంది.మూడవది పన్ను ఆదాయాల రాబడిని పెంచే నిర్ణ యాలు. గడిచిన ఏడాదిలో ప్రతినెలా కూడా వస్తుసేవల పన్ను వసూళ్లు (జీఎస్టీ) రికార్డు స్థాయిలో ఉంటున్నాయి. ఒక్క జనవరిలోనే మునుపెన్నడూ లేనంత అత్యధికంగా వసూళ్లు రూ. 1.4 లక్షల కోట్లకు చేరుకున్నాయి! ఫలితంగా ద్రవ్యోల్బణం నెమ్మదిగానే అయినా కచ్చితంగా దారికి వస్తుంది.నాల్గవది, వ్యక్తులను ఆర్థికంగా శక్తిమంతులను చేయడం. వారికి సాధికారతను కలిగించడం. నిర్ణయాధికార బలాన్ని చేకూర్చడం. బడ్జెట్‌లోని సామాజిక రక్షణను పునర్వచించిన విలక్షణమైన గుణం ఇది. పి.ఎం. ఆవాస్ యోజన, పి.ఎం. కిసాన్ సమ్మాన్ నిధి వంటి కీలకమైన పథకాలకు బడ్జెట్‌లో కేటాయింపులు స్పష్టమైన వ్యత్యాసంతో పెరిగాయి. అత్యంత ప్రజావశ్యక 'హర్ ఘర్ నల్ సే జల్' పథకం కింద 3 కోట్ల 50 లక్షల ఇళ్లకు తాగు నీటిని అందించేందుకు కేంద్ర 60 వేల కోట్ల రూపాయలను ప్రత్యేకించింది. దేశంలో వివిధ ప్రాంతాలను కలిపే విధంగా 25 వేల కి.మీ. జాతీయ రహదారుల నిర్మా ణానికి ప్రాధాన్యం ఇచ్చింది.'ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సా హక' ప్రణాళికతో 60 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించ బోతోంది. మహమ్మారి నీడ పడిన ప్రతి రంగానికి, ప్రతి విభా గానికి వెలుగును ప్రసరింపజేసేందుకు ఉద్దేశించిన ఈ బడ్జెట్... రైతులకు నేరుగా కూ. 2.37 లక్షల కోట్ల కనీస మద్దతు ధరను చెల్లించబోతోంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభి వృద్ధి కోసం ప్రస్తుతం ఉన్న అత్యవసర రుణ సహాయ వ్యవస్థను పరిపుష్టం చేసి, ఆ పరిశ్రమల పనితీరును వేగవంతం చేసే పథ కాన్ని ప్రవేశపెట్టనుంది. అంకుర సంస్థలకు పన్ను మినహా యింపులను విస్తృతం చేస్తోంది. ఎవరెన్ని విమర్శలు చేసినా, లెక్కల ఎక్కువ తక్కువల నుంచి నిరాశాపూరితమైన అర్థతాత్పర్యాలను ఎత్తి చూపినా, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో.. రానున్న పాతికేళ్లలో భారత్ వందేళ్ల స్వాతంత్ర్య గమనాన్ని అభివృద్ధి పథంలోకి వేగవంతం చేసే సమీప భవిష్యత్ ప్రణాళికే ఈ బడ్జెట్. ముందే చెప్పినట్లు కరోనా ప్రభావాల నుంచి జాతికి రక్షణ వలయాన్ని ఏర్పరుస్తూ, అదే సమయంలో స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని సాధించేలా ఒక చక్కటి సమతుల్యాన్ని పాటిస్తూ రూపొందిన బడ్జెట్ ఇది. ప్రపంచ దేశాలలో భారత్ మహాశక్తిగా ఎదిగే పరివర్తన క్రమాన్ని మోదీ పాలనలోనే దేశ ప్రజల చూడబోతున్నారు. ఈ పరివర్తన.. మౌలిక సదుపాయాలు, డిజిటైజేషన్, మూలధన పెట్టుబడులు, వాణిజ్య స్నేహశీలతల చక్రాలపై, ఇంకా.. కోటీ ముప్పై లక్షల మంది ప్రజల స్ఫూర్తి సామర్థ్యాలపై సాగబోతోందని బడ్జెట్ సారాంశం తెలియ జేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ పాలన వ్యవహారశైలిలోని దృఢత్వం, భావిభారత లక్ష్యాలపై పట్టు, భారత్ ఎంత గడ్డు స్థితినైనా ఎదుర్కోగలదని ఆయన ఇస్తున్న ధీమా, అర్థంలేని విమర్శలతో విలువైన చట్టసభల సమయాన్ని, ప్రజాధనాన్ని వృథా పరిచే ప్రతిపక్షాల కుటిలయత్నాలకు గట్టి సమాధానం బడ్జెట్‌లో ప్రతిఫలించాయి.

# నిర్మలమైన మనసున్న త్యాగశీలి రమాబాయి అంబేద్కర్



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్, రమాబాయి 1897, మే 7 న బికువలదకార్కు రెండవ కుమార్తెగా వాలంగ్ గ్రామంలో దపోలో దగ్గర జన్మించారు. వీరిది చాలా పేద కుటుంబం. తండ్రి కూలిపని చేసేవారు. బుట్టలో చేపలు పెట్టుకొని సముద్రపు తీరంలో ఓ బారులో అమ్మేవారు. అతని సంపాదన వారి తిండికి కూడా సరిపోయేది కాదు. అన్న కూలి పనిచేసేవారు. చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. కొంత కాలానికి తండ్రి కూడా మరణించాడు. తర్వాత బొంబాయిలో ఉండే మేనమామ వీరిని పోషించారు. రమాబాయికి తొమ్మిదేళ్ళ వయసులో, అప్పటికే పదో తరగతి కూడా పూర్తి కానీ 14 సంవత్సరాల అంబేద్కర్ తో పెళ్ళి జరిగింది. వారి వివాహం జరిగిన విధానం ఆ కాలంలోని పేద జీవితానికి అద్దంపడుతుంది. వారి వివాహం బైకుల్లా చేపల మార్కెట్ (బొంబాయి) లో జరిగింది. మార్కెట్ మూసిన తర్వాత, రాత్రిపూట మార్కెట్ లోని ఓపెన్ షెడ్లో వీరి వివాహం జరిపించారు. అంబేద్కర్ రమాబాయితో గడిపిన కాలం తక్కువేనని చెప్పవచ్చు. అంత అరుదైన ఆమె సాన్నిహిత్యాన్ని కోల్పోయిన అంతులేని బాధని అంబేద్కర్ ఒక వ్యాసంలో ప్రస్తావించారు. బహిష్కృత భారత్ పత్రిక 3 ఫిబ్రవరి 1928 నాటి సంపాదకీయంలో "నేను స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత కూడా ఆపత్కాలంలో తలపై పెట్టుకొన్న ఆ పేడ తట్టని ఆమె వదలాలని కానీ, వెనక్కి ముందుకీ చూడాలని కానీ ఎన్నడూ తలంచలేదు. అలాంటి మమతామూర్తి అయిన సామాన్య స్త్రీతో రోజులోని 24 గంటల్లో ఆర్ధగంట కూడా గడపలేక పోయాను" అన్నారు. తన తొమ్మిదవ యేటనే రమాబాయి అంబేద్కర్ జీవితంలోకి ప్రవేశించారు. నలుగురు సంతానాన్ని పెంచి పోషించే క్రమంలో రమాబాయి మీద, వయస్సుకి మించిన బాధ్య తలు పడ్డాయి. దాదాపు తొమ్మిది దశాబ్దాల క్రితం ఒక స్త్రీ ఒంటరిగా బండెడు సంసారాన్ని మోయగలిగిందంటే చాలా ఆశ్చర్యంగా అనిపిస్తుంది. ఇరుగుపొరుగువారి సూటిపోటి మాటలు మనసుని కాల్చేస్తున్నా కడుపు నిండడమే చాలా కష్టంగా ఉన్నా, చెదరని విశ్వాసంతో బిడ్డలని పెంచి పోషించారు రమాబాయి. తను పడుతున్న కష్టాలను అంబేద్కర్కి ఏనాడూ తెలియనిచ్చేవారు కాదు. ఆ విధంగా తెలియడం వల్ల భర్త చదువుకి ఆటంకంగా తయారవుతుందని భావించేవారు. అయినప్పటికీ ఓసారి తప్పనిసరి పరిస్థితుల్లో అబ్బాయి గంగాధర్ అనారోగ్యం విషయమై రమాబాయి అంబేద్కర్కి ఉత్తరం రాశారు. ఆ ఉత్తరం చేరడంతోనే అంబేద్కరు తనవద్ద ఉన్న దాంట్లోనే కొంత డబ్బుని తీసి వెంటనే ముంబాయికి పంపించారు. చాలామంది అంబేద్కర్ మిత్రులు సహాయ పడటానికి ముందుకొచ్చినా వారి సాయాన్ని రమాబాయి సున్నితంగా తిరస్కరించేవారు. అంబేద్కర్ సోదరుడు బలరాం ఒక చిన్న సంస్థలో ఉద్యోగంచేస్తూ ఈ పరిస్థితులను గమనించి ఇంట్లోవాళ్లందరికీ కొత్త బట్టలు కొనడానికి డబ్బులు ఇచ్చారు. రమాబాయి కోసం కూడా కొత్తచీర తెచ్చుకొమ్మని డబ్బులిచ్చారు. కానీ ఆ డబ్బుతో రమాబాయి అంబేద్కర్ కు ధోవతుల జత ఒక పరుపు, దిండు, అన్నం తినేందుకు కూర్చునే పీట కొని తెచ్చారు. రమాబాయి కుమారులలో ఒకరైన యశ్వంత్ కి పోలియో రావడంతో వైద్య ఖర్చులు కూడా లేని స్థితిలో సంసారాన్ని ఈదడమే కష్టంగా మారింది. రమాబాయి ఎప్పుడూ చాలా తెలివిగా బాధ్యతగా వ్యవహరించేవారు. కడు పేదరికంలో ఉన్నప్పటికీ, ఎప్పుడూ ప్రశాంత వదనంతో వుండేవారు. వివాహ సమయంలో ఆమెకు చదువురాదు. అంబేద్కర్ ఆమెకి చదవడం, రాయడం నేర్పించారు. అంబేద్కరంటే ఆమెకు అమితమైన ప్రేమ, అనురాగంతో కూడిన గౌరవం ఉండేది. సమ్మకం, త్యాగం. అర్థంచేసుకునే గుణం వీరిరువురినీ జీవితాంతం ఆనందంగా ఉండేట్లు చేసింది అంబేద్కర్ అని పిలిచేవారు. ఆమె తన భర్తని సాహెబ్ అని పిలిచే వారు నిరంతర అధ్యయనంతో జ్ఞానసముపార్జనతో నిమగ్నమైన తన భర్తని చూసి ఆమె చాలా గర్వపడేవారు. ఆయన అభివృద్ధికోసం నిత్యం పరితపించేవారు. అంబేద్కర్ ఇంటికోసం అసలు సమయం కేటాయించేవారు కాదు. అయినా ఆమె సంసార బాధ్యతల్ని చక్కగా నిర్వహించేవారు. అంబేద్కర్ తన కిచ్చిన డబ్బును ముప్పై భాగాలుగా చేసేవారు. రోజుకొక భాగాన్ని మాత్రమే ఖర్చుపెట్టేవారు. పొదుపుగా యాభై రూపాయలు మాత్రమే ఇంటి ఖర్చులకు వాడి మిగతా డబ్బును భర్త చదువు కోసం పొదుపు చేసేవారు. ఈమె కేవలం భార్యలా కాక ఒక తల్లిలా అంబేద్కర్ని కంటికి రెప్పలా కాపాడి భారత జాతికి ఓ మహోన్నత నాయకున్ని అందించడంలో చిరస్మరణీయురాలిగా మిగిలిపోయారు. అంబేద్కర్ పై చదువులకు అమెరికా వెళ్ళాలనుకున్నప్పుడు ఇంటిదగ్గర స్త్రీలంతా రమాబాయికి పంపవద్దని చెప్పారు. అక్కడ వేరే స్త్రీని పెళ్ళాడితే ఏంచేస్తావు? అని ప్రశ్నించారు. ఆమె అలాచేయక అంబేద్కర్ అమెరికా వెళ్ళటానికి సహకరించారు. ఇది ఆమెకు అతనిపై ఉన్న అచంచల విశ్వాసం, ప్రగాఢమైన నమ్మకానికి నిదర్శనం. ఇంగ్లాండ్ కెళ్ళిన కొద్దిరోజులకే అంబేద్కర వద్ద ఉన్న డబ్బు అయిపోయింది. ఇక్కడ నా పరిస్థితి ఏమీబాగోలేదు. తినడానికి తిండి లేదు. నాదగ్గర డబ్బు కూడా పూర్తిగా అయిపోయింది. మీకు పంపలేను. అని రమాబాయికి ఉత్తరం పంపారు ఇలాంటి ఎన్నో ప్రతి కూల పరిస్థితులు వచ్చినా భర్తకు అండగా నిలిచారు రమాబాయి తర్వాత అంబేద్కర్ ఎన్నో డిగ్రీలు పొందారు. అవన్నీ రమాబాయి త్యాగనిరతికి ప్రతీకలుగా చెప్పవచ్చు. వీరికి ఐదుగురు పిల్లలు. కొడుకులు రమేష్, గంగాధర్, యశ్వంత్, రాజరతన్ కూతురు ఇందు. ఒక్క యశ్వంత్ తప్ప మిగిలిన వారందరూ మరణించారు. పిల్లల మరణం ఆ దంపతుల్ని కుంగతీసింది. దాంతో రమాబాయి అనారోగ్యానికి గురయ్యారు. ముఖ్యంగా రాజరత్న మరణం ఆమెను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. 1935 మే 27 న అంబేద్కర్ ప్రేమతో 'రాము'గా పిలుచుకునే రమాబాయి 38 సంవత్సరాల వయసులోనే అంబేద్కర్ కి శాశ్వతంగా దూరమయ్యారు. పవిత్రమైన నిర్మలమైన మనసు మూగబోయింది. ఆమె మరణించిన తర్వాత అంబేద్కర్ కన్నీరు మున్నీరుగా విలపించారు. చివరకు సన్యాసం తీసుకోవాలని భావించారు. ఎంతోమంది మిత్రులు నచ్చచెప్పి అంబేద్కర్ని మామూలు మనిషిగా మార్చారు. ఈ విధంగా కటిక దారిద్ర్యంలో జీవితం కొనసాగించిన రమాబాయి ఏ రకమైన ప్రలోభాలనూ తన దరిదాపుల్లోకి రానివ్వలేదు. తన భర్త బారిష్టరైనా ఆమె పిడకలుచేసి సంసారాన్ని నడిపించారు. ఆమె ఇవన్నీ చేస్తూ కేవలం తన బాధ్యతలను నెరవేరుస్తున్నానని అనుకున్నారు. కానీ తనకు తెలియకుండానే ఆత్మగౌరవంతో, మానసిక నిబ్బరంతో జీవించారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ జీవన గమనంలో రహదారిగా మారారు. ఇలాంటి ధన్యజీవి రమాబాయి జీవితం అందరికీ ఆదర్శం ..

**–పాలడుగు. రవివర్మ**
**సామాజిక విశ్లేషకులు**
**మొబైల్ 9704722470**

## తియ్యగా గుర్తొస్తున్నాయ్ మిత్రమా!





ఎండా కాలం సెలవుల్లో అమ్మమ్మ గారింటికి ప్రయాణాలు...
అక్కడ కొత్త కొత్త చిన్న పిల్లలు....
కొత్త కొత్త స్నేహాలు...
పచ్చని పొలాల్లో, చెఱుకు తోటల్లో, అరటి తోటల్లో
ఆటలు, పాటలు, బావుల్లో ఈతలు...
ఈత కొట్టి యింటికొస్తే మామయ్య భయపెట్టలేదు.
బావిలో మునిగిపోతే అంటూ కొట్ట బోలేదూ ! ...
అప్పుడు అమ్మమ్మ మనకు మద్దతివ్వలేదూ !...
వాళ్ళు పిల్లలు రా !..ఆటలే ప్రాణం రా...
వాళ్ళను ఆడనివ్వండి..పాడనివ్వండి నువ్వు అంతే
చిన్నపుడు అంటూ మామయ్యను అమ్మమ్మ కసురుకోలేదూ!...
గతం గుర్తుకొస్తోంది మిత్రమా !...
చెల్లి నడిచిన బుడి బుడి నడకలు,
నేలపై బుల్లి తమ్ముడు ప్రాకుతున్న రోజులు...
నాన్న మన వేలుపట్టి నడిపించిన క్షణాలు, అమ్మ చేతి కమ్మనైన గోరు ముద్దలు...
అవి తినిపిస్తూ అమ్మపాడిన చందమామ రావే.... జాబిల్లి రావే....! పాటలు...!
ఎంత మధురం బాల్యం ... ఎంత హాయి బాల్యం ...
యింకా గుర్తొస్తూనే వున్నాయి మిత్రమా !...
చందమామ మనకు మామెలా అవుతాడమ్మా!అని అమాయకంగా అడిగితే...
అమ్మ నవ్విన క్షణాలు, మట్టిలో ఆడిన రోజులు, వర్షం లో తడిసిన రోజులు,
రాగం రాక పోయిన ఘంటసాల వారి పాటలు పాడుకొన్నరోజులు....
తియ్యగా గుర్తొస్తున్నాయ్ మిత్రమా!..

**..డాక్టర్.టి.సుధాకర్ రెడ్డి**

## చిన్నారి పాపలం

చిన్నారి పాపలం
చిరునవ్వు జల్లులం
పెద్దలను ఎంతో గౌరవిస్తాం
పేదలను ప్రేమగా ఆదరిస్తాం

గిజిగాడి అల్లికలం
గునుగుపూల రంగులం
గురువులను పూజిస్తాము
చదువుల బాటన పయనిస్తాం

చిటపట చినుకులం
సీతాకోక చిలకలం
చెలిమికి చేయూతలవుతాం
చెడుమార్గాన్ని విస్మరిస్తాం

అల్లరి పిల్లలం... అయినా
అణుకువగా మేముంటాం
అవినీతిని ఎదిరిస్తాం
నిజాయితీగా జీవిస్తాం

చినుకుపూల రెక్కలం
చదువులమ్మను మొక్కుతాం,
ఓర్పుగా నేర్పుగా వ్యవహరిస్తాం
పట్టుదలతో శ్రమిస్తాం
విజయాన్ని సాధిస్తాం....!!

## మా కోసమే



మా కోసమే.. మా కోసమే
కోయిలమ్మ కచేరీలు
మైనాల ముచ్చట్లు

మా కోసమే.. మా కోసమే
చిలుక పలకరింపులు
గోరింకల అల్లర్లు

మా కోసమే.. మా కోసమే
పిచ్చుకమ్మ కువకువలు
నెమలి నాట్యవిందులు

మా కోసమే మా కోసమే
గువ్వల కేరింతలు
పాలపిట్ట పిలుపులు

మా కోసమే... మా కోసమే
కోడి కొక్కోరోకోలు
బాతు క్వాక్ క్వాక్ లు

**..బా**

# కార్పొరేట్ లను పెంచి-ప్రజలను ముంచే కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిద్దాం: ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్వర్లు!




రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి:తూర్పుగోదావరి జిల్లా గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం రాజమండ్రి లోని ఆనం కళాకేంద్రం వద్దగల అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు జి వీరభద్రం అధ్యక్షత వహించగా ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్వర్లు ప్రధాన వక్తగా ప్రసంగించారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ను, దేశ ప్రజలకు వ్యతిరేకంగాను ఉందని విమర్శించారు. ఈ బడ్జెట్ కార్పొరేట్ లను పెంచి-ప్రజలను ముంచుతుందని విమర్శించారు. వ్యవసాయ రంగానికి గాని, విద్య, వైద్య రంగాలకు గాని, సూక్ష్మ,చిన్న మధ్యతరగతి పరిశ్రమల గాని ప్రాధాన్యత ఇవ్వలేదని, సబ్సిడీలు తగ్గించారని, ఉపాధి హామీ పథకానికి, మాతా శిశు సంక్షేమానికి నిధుల్లో కోత విధించారని విమర్శించారు. కార్పొరేట్లకు మాత్రం పన్ను భారాన్ని 12 శాతం నుంచి 7 శాతానికి తగ్గించారని, అంబానీలకు అదానీ లకు ల్యాండ్ లైన్ లు, గొడౌన్లు కేటాయించారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడి దారులకు అప్పగించడానికి సిద్ధపడ్డారని విమర్శించారు. కార్మికులకు గాని, కష్టజీవుల కు గాని, పేద ప్రజలకు కానీ ఈ బడ్జెట్లో స్థానం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఏడో తేదీ నుంచి చేస్తున్న సమ్మెను బలపరుస్తూ ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కమిటీ ప్రచురించిన పోస్టర్లను ఈ సర్వసభ్య సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు జి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు కోరాడ అప్పారావు ఆవిష్కరించారు. వీరభద్రం మాట్లాడుతూ రివర్స్ పిఆర్సి రద్దుచేయాలని, ఉద్యోగ సంఘాల డిమాండ్ మేరకు కొత్త పిఆర్సి ప్రకటించాలని, సి పి ఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ను పర్మిట్ చేసి పి ఆర్ సి ప్రకటించాలని, స్కీం వర్కర్లను పిఆర్సి పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నందమూరి దుర్గారావు, డి శ్రీనివాసరావు, పోసియ్య, రామకృష్ణ, తాతారావు, షరీఫ్, కిషోర్ ర్ ఆర్ , లక్ష్మణ్, శివ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి, సంఘంఅభివృద్ధికి జగన్మోహన్‌రావు సేవలు అమూల్యం : డా.తాడివలస దేవరాజ్



చీరాల : నాయీ బ్రాహ్మణ సోదరులఅభ్యున్నతికి, సంఘం అభివృద్ధికి చేసిన కృషి మరువ లేనిదని సేవ, సేవగుణం కలిగిన లంక.జగన్మోహన్‌రావు దంపతులు, మరింతమందికి సహాయసహకారాలు అందించాలని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎం.డి, చీరాల జిల్లా కేంద్ర సాధన సమితి జేఏసీ కన్వీనర్ డా.తాడివలస దేవరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. పేరాలలో జరిగిన ఐటీసీ ఎలక్ట్రికల్‌సూపర్వైజర్ లంక జగన్‌మోహన్‌రావు, పదవివిరమణ కార్యక్రమంలో, డాక్టర్ తాడివలస దేవరాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలసదేవరాజు మాట్లాడుతూ, చీరాల మరియు ప్రకాశంజిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగ, సంస్కృతి, సేవసంఘంతరఫున అనేకకార్యక్రమాల్లో లంక.జగన్‌మోహన్‌రావు అందించినటువంటి సేవలు, సహకారం ఎంతో విలువైనవన్నారు. ఈ కార్య క్రమంలో చీరాల-పేరాల నాయీబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు మాచవరం వెంకటేశ్వర్లు, ఆతిని బోసుబాబు, కె.సుబ్బారావ్, కె.శంకర్, ప్రకాశంజిల్లా నాయీబ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకు లు ఏ వెంకటేశ్వర్లు, భాను ప్రకాష్, కొత్తపేట వెంకటేశ్వర్లు, మల్లి కార్జున మాస్టర్, మార్కాపురం వెంకటరామారావు, శ్రీనివాసరావు, ఐటీసీ ఉద్యోగులు, మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట.ప్రజాపాలన :నరసరావుపేట పట్టణంలోని శ్రీరాంపురంలో పాత పోలీస్ స్టేషన్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక బట్టల దుకాణం పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .. ఘటన ప్రదేశానికి చేరుకుని ప్రమాదానికి గురైన షాప్ ను పరిశీలించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లిఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరం అన్నారు. గతంలో ఆటో మొబైల్ షాప్ కూడా ప్రమాదానికి గురైన విషయాని గుర్తు చేశారు. విద్యుత్ శాఖ ఏఈ, డీఈ తో మాట్లాడి సమగ్ర నివేదిక అడిగారు. ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ పి సాంబశివరావు ,యక్కల వేదాద్రి,గోపి ,జెడ్పిటిసి పి ఓబుల్ రెడ్డి , షేక్ ఖాదర్ బాషా , పాలపర్తి వెంకటేశ్వర్లు , మరియు వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తల ఆత్మీయ సన్మాన సభ



బాపట్ల ప్రజాపాలన :జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సన్మాన సభకు విచ్చేయుచున్న రాష్ట్ర,జిల్లా నాయకులు మూర్తరక్షణనగర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు, అనంతరం బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలుకుతున్న బాపట్ల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు

## స్వర్గీయ కొంచ సత్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎం.పీ భరత్ రామ్



రాజమండ్రి( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి. : రాజమండ్రి స్థానిక వి.యల్ పురం మార్గాని ఎస్టేట్స్ గ్రౌండ్ లో రాజమండ్రి ఎంపీ, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ మార్గాని భరత్ రామ్ కు అత్యంత సన్నిహితులు స్వర్గీయ కొంచ సత్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎం.పీ భరత్. ఈ కార్యక్రమానికి మరొక ముఖ్య అతిధిగా గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకటరావు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే వెంకటరావు బౌలింగ్ చేయగా ఎంపీ భరత్ బాటింగ్ చేశారు. తరువాత ఎంపీ బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే బాటింగ్ చేశారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ కొంచ సత్య తో నాకు చాలా సంవత్సరాలుగా మంచి స్నేహం ఉండేదని, మంచి మిత్రుని కోల్పోయామని అన్నారు. ఈరోజు ఈ టోర్నమెంట్ పెట్టడం ఎంతో ఆనందం గా ఉందని, క్రీడాస్ఫూర్తితో ఆటగాళు అందరూ రాణించాలని కోరారు. గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ కొంచ సత్య తో మంచి అనుబంధం ఉందని అటువంటి వైస్సార్సీపీ నాయకుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలిపారు. యువకులు మంచి క్రీడాస్ఫూర్తి తో ఆడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లక్ష్మీ దేవీ ప్రసన్న దేశ ఖ్యాతి పెంచే స్థాయికి చేరుకోవాలి

**రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్**



రాజమండ్రి( సిటీ) ప్రజా పాలన ప్రతినిధి:రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ లో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మి దేవి ప్రసన్న ఢిల్లీ గణతంత్ర వేడుకల పరెడ్లో పాల్గొన్నందుకు ప్రశంసించిన ఎంపీ భరత్. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన పరెడ్లో పాల్గొన్న రాజమహేంద్రవరానికి చెందిన చిట్టాబత్తుల లక్ష్మీ దేవీ ప్రసన్న భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ ఆకాంక్షించారు. ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ కు హాజరైన ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ విద్యార్థిని, నాయీ బ్రాహ్మణ మహిళా యువతేజం చిట్టాబత్తుల లక్ష్మీ దేవీ ప్రసన్న తన తల్లిదండ్రులతో కలసి ఎంపీ కార్యాలయం నందు కలవడం జరిగింది. కొద్ది సేపు ఆ విద్యార్థినితో ఎంపీ భరత్ ముచ్చటించారు. ప్రసన్నకు ఆ పరెడ్లో పాల్గొనే అవకాశం వచ్చినందుకు రాజమహేంద్రవరం వాసులుగా గర్విస్తున్నామన్నారు. ప్రసన్నకు భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు రావాలని, అందుకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందే విధముగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ ఎన్సీసీలో ఇప్పటికే ఏ సర్టిఫికెట్ పొందిన ప్రసన్న బి సర్టిఫికెట్ పొందేందుకు సిద్ధమవుతోందని, ఆమె ఆ సర్టిఫికెట్ సాధించాలని ఆకాంక్షించారు. ప్రసన్న తన కష్టం వల్లే ఢిల్లీ పరెడకు వెళ్లిందని, ఆమె రాజమహేంద్రవరం కీర్త ప్రతిష్టలను మరింత పెంచిందని అభినందించారు. ఇటువంటి ఉత్సాహ వంతులకు అండగా నిలబడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రసన్న భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు అజ్జరపు వాసు, హితకారిణి ట్రస్ట్ డైరెక్టర్ మద్దు సతీష్, అందనపల్లి సత్యనారాయణ, మారిశెట్టి వెంకటేశ్వరరావు, గేడి అన్నపూర్ణరాజు, బిల్డర్ చిన్నా, నందం స్వామి, సప్పా ఆదినారాయణ, మార్గాని బుజ్జి, కేదారశెట్టి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ చిర్ల మరియు జిల్లా ఎస్పీ రవీంద్రనాద్ బాబు



రావులపాలెం (ప్రజాపాలన ప్రతినిధి) : రావులపాలెం సర్కిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయాన్ని ఆదివారం ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా ఎస్పీ రవీంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ స్థలదాతలు కొవ్వూరి వీర్రెడ్డి గారి కుమారులు మరియు కొవ్వూరి భాస్కర రెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, కొవ్వూరి గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ సఖినేటి వాకులరాజు లను అభినందించారు. రావులపాలెం సెంటర్ దినదినాభివృద్ధి చెందుతుంది అని ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది అని ఈ మార్గంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే వారిని కోరడం జరిగింది అని ప్రభుత్వ విప్ తెలిపారు. రావులపాలెం నేషనల్ హైవే ఆక్సిడెంట్ లు ఎక్కువ నమోదు అవుతున్న కారణంగా రావులపాలెం పరిధిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుచేయాలని కోరడం జరిగింది అని, ఇక్కడ ఒక ట్రాఫిక్ సబ్ ఇన్ స్పెక్టర్ మరియు సిబ్బందిని పెంచాలని జిల్లా ఎస్పీ రవీంద్రబాబును కోరడం జరిగింది. రావులపాలెం గ్రామం జిల్లాకు ముఖ ద్వారంగా ఉందని గ్రామం అంతా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సుమారు 20 లక్షల రూపాయలు అవసరమని ఆ మొత్తాన్ని ఇవ్వడానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్, సీఆర్సీ, పంచాయతీ వారు ముందుకు రావడం జరిగింది అని పోలీస్ వారు చొరవతీసుకుని ఈ పని పూర్తి చేయించాలని కోరారు. ఎస్పీ రవీంద్రబాబు మాట్లాడుతూ రావులపాలెం స్టేషన్ కు ఒక ట్రాఫిక్ ఎస్.ఐ ను నియమిస్తామని, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటుకు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేసారు.

## రాష్ట్రం బాగుపడాలి అంటే.., మీరు ముఖ్యమంత్రిగా రావాలి సార్...

**బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



చీరాల పర్చూరు : : రాష్ట్రం బాగుపడాలి అన్నా.., ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నా...,మీరు ముఖ్యమంత్రిగా రావాలి సార్...., అని చంద్రబాబుతో,బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలిసిన సందర్భంగా, ఎమ్మెల్యే ఏలూరి ఈ విషయం ప్రస్తావించగా, మిగిలిన ఎమ్మెల్యేలు నిజమేనని, రాష్ట్ర పరిస్థితిని టీడీపీ అధినేత చంద్రబాబుకు వివరించారు. రాష్ట్ర పరిస్థితి అధ్వానంగా తయారైందని, అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో రగిలిపోతున్నారని, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. రైతులు అల్లాడిపోతున్నా రని, ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబు వస్తే తప్ప మమ్మల్ని రక్షించే నాధుడు, ఎవరూ లేరని ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అసమర్థ తుగ్లక్ పరిపాలన,చేతివాటం, చేతగానితనంతో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు.

అధినేత చంద్రబాబును కలిసిన ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబునాయుడుని, ప్రకాశం జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగ ళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో, అధినేతతో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్, కొండపి శాసనసభ్యులు డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి, తెలుగు దేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా చేపట్టిన జిల్లా ల పునర్విభజనఅంశంపై చర్చించారు. విభజనలో పశ్చిమ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని, అధినేత దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలను ఈ సందర్భంగా వారు చర్చించారు.

## జస్టిస్ మన్మదరావును కలిసిన కావలి బార్ అసోసియేషన్ సభ్యులు



కావలి ఫిబ్రవరి 6 ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిజస్టిస్ మన్మధ రావు కావలికి విచ్చేసిన సందర్భముగా వారిని ఆదివారం కావలి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాటా సురేందర్ రెడ్డి ఆధ్వర్యములో సెక్రటరీ ఆర్ నాగేంద్రబాబు, వైస్ ప్రెసిడెంట్ జయం ప్రకాష్, జాయింట్ సెక్రటరీ బాలాజీ, న్యాయవాదులు పి సునీల్ కుమార్ సింగ్, ఎల్ హజరత్ రెడ్డిమర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## దళితవాడలో గ్రావెల్ రోడ్ల నిర్మాణం



ఉండి, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి గ్రామం పెదపేటలో ఎన్నోఏళ్లుగా రోడ్డుకి నోచుకోని దళిత వీధుల్లో గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ కళ్యాణ్ వర్మ, వార్డు మెంబర్ ఘూతల ఝాన్సీల ఆధ్వర్యంలో ఆదివారం గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా తమ దళితవాడకు రోడ్డు సదుపాయం లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని వర్షాలు కురిసినప్పుడు తాగునీటికి వెళ్లాలంటే మోకాళ్ళ లోతు నీళ్లలో వెళ్లి త్రాగునీరు తెచ్చుకునే వాళ్లమని జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ దళితవాడకు రోడ్డు నిర్మాణం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని స్థానికులు కందుకూరి రాజ్ కుమార్, కాట్రగడ్డ రవి, చిట్టూరి జ్యోతి, గాతల జాన్, కొక్కిలిగడ్డ ఇశ్రాయేలు తదితరులు ఈసందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యే రెండో వార్డులో సమస్యకు పరిష్కారం



కావలి ఫిబ్రవరి 6 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ఆదివారం కమీషనర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రెండో వార్డులో ఒక మహిళ మురుగు కాలువలో మురుగు నీరు నిలిచి పోతుందని సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. మురుగునీరు ప్రాంతాన్ని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## టీడీపీ సీనియర్ నాయకులు అతవుర్ రహమాన్ తండ్రి అబ్దుల్ హాఫిజ్ మృతి



చందోలు (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : పిట్టలవానిపాలెం మండల పరిధిలోని చందోలు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు అతవుర్ రహమాన్ గారి తండ్రి అబ్దుల్ హాఫిజ్ (95) శనివారం మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆదివారం చందోలు సందర్శించి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ముస్లీం సోదరులతో కలిసి అయన మట్టి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. టీడీపీ ఉపాధ్యక్షుడు అబ్జాల్, రజాక్,మీరా, ఖాసీం ఉన్నారు...

# బాపట్ల జిల్లా కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నాం



బాపట్ల ప్రజాపాలన :భావ దేవుని దివ్య భవ్య ఆశీస్సులతో బాపట్ల కొత్త జిల్లా ప్రగతి పథాన పయనించాలని ఆకాంక్షిస్తూ భక్త జనులు బాపట్ల లోని శ్రీ క్షీర భావనారాయణ స్వామి ఆలయంలో స్వామివారికి పొంగళ్ళు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది... బాపట్ల జిల్లా కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఆ భావ దేవుని ఆశీస్సులు కొత్త జిల్లాకు నిండుగా మెండుగా ఉండాలని ఆకాంక్షిస్తూ భక్త జనులు స్వామివారికి పొంగళ్ళు సమర్పించారు డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఉగాది నుండి బాపట్ల జిల్లా ఆవిష్కృతం కాబోతోంది. ఇప్పటి వరకూ బాపట్ల ఒక అందమైన పట్టణమే కాదు. బాపట్ల ఇప్పుడు ఒక జిల్లా కేంద్ర బిందువు. ఎన్నో రంగాల్లో మరెన్నో అద్భుత ఘట్టాలకు వేదిక గా ఉన్న ఈ ఊరు ఇప్పుడు కొత్త సొబగులతో సరికొత్త ప్రగతి కి నాంది కాబోతుంది. భవిష్యత్తు తరాలకు పునాది కాబోతుంది. సుమారు నాలుగు దశాబ్దాల బాపట్ల ప్రజల బలమైన కోరిక నెరవేరుతున్న శుభవేళ.. అనేక ఆలయాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు జరుపుతున్నారు. బాపట్ల జిల్లా పరిపుష్టికి ప్రతి ఒక్కరి సహకారం కావాలనే ఆకాంక్షతో ఈ మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. బాపట్ల జిల్లా ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఒక కానుక అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జేజేలు పలికారు. ఈ జిల్లా కోసం రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్న శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘుపతి అవిరళ కృషి, అవిశ్రాంత శ్రమను ఎంతోమంది కొనియాడారు. ముఖ్యమంత్రికి డిప్యూటీ స్పీకర్ కి సంఘీభావాన్ని ప్రకటించేందుకు బాపట్ల నియోజకవర్గం లో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు. భవిష్యత్తులో ఇది ఒక అందమైన జిల్లాగా ఆదర్శవంతమైన కేంద్రబిందువుగా విరజిల్లాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే బాపట్లలోని చారిత్రాత్మక ప్రసిద్ధిగాంచిన శ్రీ భావ దేవుని ఆలయంలో పొంగళ్ళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజలందరి భాగస్వామ్యంతో స్వామివారికి పొంగళ్ళు సమర్పించే ఈ కార్యక్రమం ఆరు ఆదివారాలు జరపాలని నిర్ణయించారు. డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మన జిల్లా, మన బాపట్ల, మన ప్రగతి, నినాదంతో ఆ భావ దేవుని ఆశీస్సులు నిండుగా మెండుగా ఉండాలని అశేష భక్త జనులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వాహకులు చేపట్టారు. మహా సంప్రోక్షణ కార్యక్రమం ద్వారా ఈ ఆలయాన్ని అందంగా అభివృద్ధి చేసిన డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కృషిని పలువురు ఈ సందర్భంగా కొనియాడారు. తాజాగా ఆలయ రథశాల ముస్తాబవుతోంది. ఆలయ గాలి గోపురం నిర్మాణం పురాతనమైన ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి సల్పారు. ఇప్పుడు రథశాల మరో నాలుగు నెలల్లో సిద్ధం కాబోతోంది. ఆ భావ దేవుని ఆశీస్సులు నిండుగా ఉంటే ఎంతటి కార్యాన్నైనా ఇట్టే సాధించవచ్చునేది అక్షర సత్యం. భావ దేవుని ఆలయ మహా సంప్రోక్షణ తర్వాతే బాపట్ల పట్టణం అభివృద్ధిలో మరింత ముందుకు దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలోనే కొత్త జిల్లా ఆవిర్భవించడం ఆ స్వామివారి ఆశీస్సులు కారణమని చెబుతున్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం ఒక విశేషంగా పేర్కొనవచ్చు. అనేక అందమైన రోడ్లు బాపట్ల అభివృద్ధికి అద్దం పడుతున్నాయి. నిరుపేదలకు గృహనిర్మాణం ఒక సాహసోపేతమైన నిర్ణయం గా పేర్కొనవచ్చు. ఇప్పుడు జిల్లా కాబోతున్న తరుణంలో అనేక ప్రాధాన్యతా రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా ఈ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పం నెరవేరేలా ఆ స్వామివారి ఆశీస్సులు నిండుగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి రమాదేవి దంపతులు మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకటేశ్వర్లు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ దేశిరాజు రమణబాబు, బాపట్ల పట్టణ వైసిపి అధ్యక్షులు నరాల శెట్టి ప్రకాశరావు, మండల పార్టీ అధ్యక్షులు కోకిరాఘవరెడ్డి డ్వాక్రా మహిళలు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## హాజీ అల్తాఫ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కావలి ఫిబ్రవరి 6 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణం లోని జడ్పీ హైస్కూల్ గ్రౌండ్ లో ఆదివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజీ అల్తాఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని టోర్నమెంట్ సభ్యులు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు వెంటనే కొంచెం సేపు సరదాగా క్రికెట్ ఆడారు. సిక్సర్లతో బ్యాట్ కు పని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ జంపని రాఘవులు, కమిషనర్ శివారెడ్డి , తాళ్లూరి ప్రసాద్ నాయుడు, కుందుర్తి కామయ్య కుందుర్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆపన్నహస్తం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి: గన్నవరం జెడ్పీ హెచ్ స్కూల్ బాలుర క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ %ఉ% కుమారి మౌనిక శ్రుతి మిత్ర బృందం వారి ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయాన్ని అందించారు.స్థానికంగా ఉండే అంబటి భాస్కరరావు కుమారుడు అభిషేక్ గత కొన్ని నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నా విషయాన్ని స్థానిక వాకర్స్ అసోసియేషన్ వారి దృష్టికి తీసుకొచ్చారు వెంటనే స్పందించిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దేవరపల్లి విక్టర్ బాబు,చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్వర్యంలో వాకర్స్ సభ్యులకు విషయాన్ని తెలియజేసి అందరూ కలిసి నేడు అనగా ఆదివారం ఉదయం 7 గం॥టల కి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అభిషేక్ కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవరపల్లి విక్టర్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషల్ ప్రెసిడెంట్ తోండేపు హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ భాస్కర్ రావు గారి కుమారుడు అభిషేక్ త్వరగా కోలుకుని క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని కోరారు.అభిషేక్ వైద్యానికి అవసరమైన మందులను పూర్తి ఉచితంగా తాము అందజేస్తాం అని తెలిపారు.అదే విధంగా గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ను మరియు కుమారి చిల్లపల్లి మౌనిక శ్రుతి వారి మిత్ర బృందానికి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్ లో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయుటకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## నాయుడు వాసు మాతృమూర్తి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట: (ప్రజాపాలన ) పట్టణం లోని పార్టీ సీనియర్ నాయకులు,మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు నాయుడు వాసు మాతృమూర్తి శివకుమారి గత నెల 25న స్వర్గస్తులైనారు. వారి స్వగృహం నందు జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని వారిచిత్ర పటానికి నివాళులు అర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ . ఈ కార్యక్రమంలో మురికిపూడి సొసైటి అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేరా.లింకన్ , పట్టణ మరియు మండల యువజన విభాగ అధ్యక్షులు సాతులూరి. కోటి, వేజర్ల కోటేశ్వరరావు,పార్టీ నాయకులు బైరా. వెంకటకోటి,మాజేటి నరేంద్ర ,హిదాయితుల్లా, రత్నారెడ్డి ,ఏలియా,పెన్నా సాంబశివరావు , నార్నె హనుమంతరావు , శరత్ చంద్, నరేంద్ర రెడ్డి, విజయరామారావు, షరీఫ్ , నాగబైరు శ్రీనివాస్ , ప్రత్తిపాటి విజయ్ తదితరులున్నారు.

## జిల్లాకేంద్రం కాకపోతే స్మశానంగా మారుతుంది: బొమ్మిడి నాయకర్



నరసాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లాకేంద్రం చేయకపోతే ఇప్పటికే అన్ని రంగాలలో వెనుకబడిన తీరప్రాంతం అభివృద్ధిలో మరింత వెనుకబడి శ్మశానంగా తయారవుతుందని జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం చైర్మన్, నర్సాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. నర్సాపురాన్ని జిల్లాకేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నందమూరికాలనీ హిందూ స్మశానవాటికలో నాయకర్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ డచ్ వారి కాలంలో వర్తక కేంద్రంగా, బ్రిటిష్ కాలంలో పరిపాలనా కేంద్రంగా, స్వాతంత్రోద్యమనంతరం నరసాపురం పార్లమెంటరీ కేంద్రంగా ఉన్న నర్సాపురం నియోజకవర్గాన్ని జిల్లాకేంద్రంగా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పునర్విభజనలో బాగంగా తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. బాపట్ల, మచిలీపట్నం, కాకినాడ, అమలాపురం తీరప్రాంతాలను జిల్లా కేంద్రాలుగా ప్రకటించిన ప్రభుత్వం మధ్యలోఉన్న నర్సాపురం తీర ప్రాంతాన్ని గుర్తించకపోవడం దారుణమని విమర్శించారు. పార్లమెంట్ నియోజకవర్గంగా ఉన్న నర్సాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించేవరకు దశలవారిగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా నర్సాపురంలో స్మశానవాటిక దుర్భర పరిస్థితులో ఉందన్నారు. డంపింగ్ యార్డు లేకపోవడంతో పట్టణంలో చెత్తను గోదావరిలో వేస్తున్నారని దీనివలన జల కాలుష్యం ఏర్పడి మత్స్య సంపద దెబ్బతింటుందని మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతున్నారని అన్నారు. ఈ దీక్షకు మద్దతుగా మున్సిపల్ కౌన్సిలర్లు బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణ, కొప్పాడి కృష్ణకుమారి, భారతి సురేష్, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, కలవకొలను తాతాజీ, డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, పార్టీ నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, తోట శ్రీధర్, వలవల నాని, బందెల రవీంద్రబాబు, వాతాడి కనకరాజు, చాగంటి చిన్న, బొమ్మిడి కృష్ణమూర్తి, జక్కం బాబ్జి, నిప్పులేటి తారక రామారావు, కూనపరెడ్డి రామకృష్ణ, యడ్లపల్లి మహేష్, గాది రవి, అడ్డాల బాబి, గుగ్గిలపు శివరామకృష్ణ, చెన్నంశెట్టి నాగు, పోలిశెట్టి సాంబ, పార్టీ వీరమహిళ పిప్పళ్ళ సుప్రజ తదితరులు సంఘీభావం తెలిపారు.

## వేజెండ్ల గ్రామంలో పేకాటరాయుళ్ల అరెస్ట్



పొన్నూరు ఫిబ్రవరి06( ప్రజా పాలన ప్రతినిధి) : చేబ్రోలు మండలంలోని వేజెండ్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారు అన్న సమాచారం మేరకు చేబ్రోలు ఎస్ ఐ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. 5 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5,110 రూపాయల నగదు, 4 సెల్ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మదర్ థెరిస్సా విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇప్పించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వినతి



నరసరావుపేట. ప్రజాపాలన : సేవా మూర్తి,సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహాన్ని నరసరావుపేటలోని పల్నాడ్ రోడ్ లో ఏర్పాటుచేసేందుకు అనుమతిని మంజూరు చేయించాలని సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,న్యాయవాది వంకాయలపాటి రవి,డైరెక్టర్ డా.గోదా రమేష్ కుమార్ నరసరావుపేట శాసన సభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని కలసి వినతి పత్రాన్ని అందించారు.అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారత రత్న,నోబుల్ అవార్డు గ్రహీత, సేవా మూర్తి,ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి సెయింట్ మదర్ థెరిస్సా అని వారు మనదేశంలో ప్రజలకు అందించిన విశిష్ట సేవలకుగాను ప్రతీకగా విగ్రహ ఏర్పాటు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా,ఐక్యవేదిక అధ్యక్షులు పి.పూర్ణచంద్రరావు,మాలమహానాడు నాయకులు కూచిపూడి చంద్ర శేఖర్,బీసీ సంఘం నేత బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రం కోరుతూ కొనసాగుతున్న దీక్షలు





నర్సాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆరో రోజుకు చేరాయి. ఆదివారం రిలే నిరాహార దీక్షలో నర్సాపురం కిరాణా వర్తకసంఘం తరపున కొండవీటి నాగేశ్వరరావు, చక్కా శ్రీనివాస్, బొడ్డు సత్యనారాయణ, చింతపల్లి పుల్లయ్య, తెన్నేటి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ జిల్లా కేంద్రం చేయడానికి నరసాపురానికి అన్ని అర్హతలు ఉన్నాయని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూములు, విశాలమైన రోడ్లు, జాతీయ రహదారి కనెక్టివిటీ తదితర మౌలిక సదుపాయాలు నర్సాపురంలో అందుబాటులో ఉన్నాయని పునర్విభజనలో భాగంగా అన్ని విధాలుగా వెనకబడిన తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. జిల్లాకేంద్రానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్న నరసాపురంను కాదని అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన భీమవరంను జిల్లాకేంద్రంగా ప్రకటించడం తీరప్రాంత ప్రజల మనోభావాలను అవమానించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలను అల్లూరి బాబూజీ ప్రారంభించగా అఖిలపక్ష జేఏసీ కన్వీనర్ నెక్కంటి సుబ్బారావు, కో కన్వీనర్ పొత్తూరి రామరాజు, కోటిపల్లి సురేష్, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, పోలిశెట్టి సాంబ, చెన్నా రమేష్, వన్నెంరెడ్డి శ్రీనివాస్, కొప్పాడ రవీంద్రనాథ్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, అధికారి వీరవెంకట సత్యనారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, నెక్కంటి క్రాంతికుమార్, తాడివాడ రమేష్, కడిమి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పనికి పంపితే చర్యలు తప్పవు మండల విద్యాశాఖాధికారి శోభాచంద్



పొన్నూరు ఫిబ్రవరి06( ప్రజా పాలన ప్రతినిధి) :బడిబయట పిల్లలను బడిలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, బాల కార్మికులను నిర్మూలించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ కోరారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలను బడికి పంపాలన్నారు. ఎవరైనా పనిలో పెట్టుకొంటే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా దగ్గర్లో వున్న పాఠశాలలను విలీనం చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.గౌరీశ్వరీదేవి, శిక్షణా ట్రైనర్ జి. భాస్కరరావు, సిఆర్పీ దేవరపల్లి దాసు, కాంప్లెక్సు సెక్రటరీ షేక్ నయీం, కాంప్లెక్సు పరిధిలోని తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మక్కెన సింగమ్మ, వెంకయ్య కుటుంబాలను పరామర్శించిన పత్తిపాటి



చిలకలూరిపేట:(ప్రజా పాలన)నాదెండ్ల మండలం, సంక్రాంతి పాడు గ్రామం లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మక్కెన సింగమ్మ, తుళ్లూరి వెంకయ్య మృతి చెందడం జరిగింది.ఆదివారం వారి పార్థివదేహానికి పువ్వులు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ,ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , మాజీ మండల అధ్యక్షులు పోతురాజు , శ్రీనివాసరావు , మద్దూరి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ మద్యం దుకాణాలు తనిఖీ



పొన్నూరు ఫిబ్రవరి06( ప్రజా పాలన ప్రతినిధి) :జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తెనాలి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం పొన్నూరు పట్టణంలో రెండు ప్రభుత్వ దుకాణాలను తెనాలి ఎక్సైజ్ ఎస్.ఐ. కృష్ణారెడ్డి సిబ్బందితో తనిఖీ చేశారు. దుకాణాలలో మద్యం స్టాక్ తో పాటు క్రయ, విక్రయాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ప్రభుత్వ మద్యాన్ని పారదర్శకంగా విక్రయించాలని ఎస్సై. కృష్ణారెడ్డి తెలిపారు. ఎటువంటి అవకతవకలకు పాల్పడిన సిబ్బందిని సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. రెండు దుకాణాల్లో రికార్డులు పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# యువతకు ఆదర్శం.. షేక్ రషీద్: ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు






గుంటూరారు. ప్రజా పాలన :నరసరావుపేట నియోజకవర్గం నుండి జాతీయ అండర్ -19 క్రికెట్ జట్టుకు ఎంపిక అయ్యి ఖ్యాతి సాధించిన వైస్ కెప్టెన్ షేక్ రషీద్‌కు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జట్టు విజయ కేతనంలో ప్రధాన భూమిక పోషించడం గర్వకారణం భవిష్యత్తులో రాణించేందుకు విజ్ఞాన్ సంస్థల నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ వెల్లడినరసరావుపేట వేదికగా ఘనంగా సన్మానం నిర్వాహిస్తాం ఎంపీ శ్రీకృష్ణదేవరాయులులి సామాన్య వ్యవసాయ కుటుంబం నుండి పట్టుదలతో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన ఇండియా అండర్-19 క్రికెట్ టీమ్ వైస్‌కెప్టెన్ షేక్ రషీద్ ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. నరసరావుపేట నియోజకవర్గం నుండి ప్రపంచ స్థాయిలో రషీద్ ఖ్యాతి సాధించడం గర్వకారణం ఉందని, పేదరిక ప్రతిభకు అడ్డంకి కాదని..నిర్ధిష్ట లక్ష్యం, పట్టుదల, మక్కువ, శ్రమ ఉంటే సాధించలేనిది ఏమి ఉండదని షేక్ రషీద్ నిరూపించాడని, ఇతను యువతకు ఆదర్శంగా నిలిచాడని ఎంపీ కొనియాడారు.

ఇండియా అండర్ 19క్రికెట్ టీం నేడు వరల్డ్ కప్ సాధించటంలో రషీద్ ప్రధాన పాత్ర పోషించాడని, కీలకమైన సెమీ ఫైనల్స్‌లో 94పరుగులు, ఫైనల్‌లో క్లిష్ట పరిస్థితుల్లో 50పరుగులు కొట్టి టీంను విజయతీరాల వైపు నడిపించడం గర్వంగా ఉందన్నారు. ఏడేళ్ల వయస్సులోనే బ్యాట్ పట్టిన షేక్ రషీద్ ను చూసి.. అతనికి క్రికెట్‌పై ఉన్న ఆసక్తిని గుర్తించి రషీద్ తండ్రి ప్రోత్సహించాడని, వ్యవసాయ పనులు చేసుకుంటూ, ప్రైవేట్ బ్యాకింగ్ రంగంలో లోన్స్ రికవరీ ఏజెంట్ గా జీవనం సాగిస్తున్న షేక్ రషీద్ తండ్రి బలిషావలి.. రషీద్‌కు ఎటువంటి లోటు చేయకుండా క్రికెట్‌లో రాణించేందుకు అండగా నిలబడటం పట్ల వారి తల్లిదండ్రులను ఎంపీ ప్రసంచించారు.

విజ్ఞాన్ సంస్థల నుండి సహాయసహకారాలు అందిస్తాం తన నియోజకవర్గమైన రషీద్ భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించేందుకు అండగా ఉంటామని, జాతీయ స్థాయి క్రికెట్ వరకు ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలు విజ్ఞాన్ సంస్థల నుండి అందిస్థామని ఎంపీ పేర్కొన్నారు.

నరసరావుపేట వేదికగా సన్మానం నిర్వహిస్తాం

నరసరావుపేట నుండి నేడు అంతర్జాతీయ ఖ్యాతి సాధించిన రషీద్‌కు ఘనంగా సన్మానం ఏర్పాటు చేస్తామని, అతను ఇండియాకు తిరిగిరాగానే.. అతను సాధించిన ఘనతను తెలిపేలా.. ఇతని స్ఫూర్తిని యువత ఇనుమడింప చేసుకునేలా నరసరావుపేట వేదికగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీ వెల్లడించారు.

షేక్ రషీద్ తల్లిదండ్రుల స్వస్థలం గుంటూరు జిల్లాలోని, ప్రత్తిపాడు మండలం, పాత మల్లాయ పాలెం. వృత్తి రిత్యా వీరు నరసరావుపేట నియోజకవర్గంలోని, రొంపిచర్ల మండలంలోని, బుచ్చిపావన్న పాలెంలో స్థిర పడ్డారని, రషీద్ విద్యాభ్యాసం నరసరావుపేట పరిధిలోనే కొనసాగుతుందని వారి తల్లిదండ్రులు వివరించారు. ప్రస్తుతం రషీద్ నరసరావుపేటలోని రెడ్డి కళాశాలలో ఇంటర్‌మీడియట్ సెకండ్ఇయర్ చదువుతున్నాడు.

# మానవత్వపు విలువల కు మదర్ తెరిసా స్ఫూర్తిదాయకం.. మున్సిపల్ మాజీ ఉప ప్రతిపక్ష నాయకురాలులంకిశెట్టి వనజ



గుడివాడ : సేవలకు, మానవత్వపు విలువలుకి విశ్వజనని మదర్ తెరిసా ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని మచిలీపట్నం మున్సిపల్ మాజీ మున్సిపల్ ఉప ప్రతిపక్ష నాయకురాలు 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ అన్నారు. నవచైతన్య మదర్ తెరిసా సే సమితి ఆధ్వర్యంలో సంఘ ప్రధాన కార్యదర్శి గుమ్మడి జిల్లా చంద్రుడు మచిలీపట్నం రైలు పేట లో గల ప్రభుత్వ బాల సధనంలో 20,000 తో సేవా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లంకిశెట్టి వనజ మాట్లాడుతూ ప్రభుత్వ బాలసదనము లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిరాదరణకు గురైన 15 సంవత్సరాల లోపు బాలికల కోసం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ విధమైన బాల సదనలను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు దాతాలు కూడా సహకరించి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షుడు పైడి పాముల గురుప్రసాద్ మాట్లాడుతూ బాల సదన్కి తమ సంస్థ కార్యదర్శి 20 వేల రూపాయలు ఖరీదు చేసే వివిధ వస్తువులను అందజేయటం జరిగిందని తెలియజేశారు. గత రెండు సంవత్సరాలుగా కరోన విపత్కర పరిస్థితులలో మచిలీపట్నంలో వైద్య సేవలు అందించడంలో డాక్టర్ జగదీష్, సేవా కార్యక్రమం నిర్వహించడం లో న్యాయవాది లంకిశెట్టి బాలాజీ చేసిన సేవలు అందరికీ మార్గదర్శకం అని అన్నారు. మదర్ తెరిసా సేవా సమితి గౌరవ అధ్యక్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు సమాజమే తల్లిదండ్రులని బాలాజీ అన్నారు. ఎంతో క్రమశిక్షణతో బాలసదనము నిర్వహణ జరుగుతుందని బాలాజీ అన్నారు. పిల్లలందరికీ టవల్స్, మాస్కులు, సబ్బులు, కొబ్బరి నూనె, వంట నూనె ప్యాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్లు బిర్యానీ ప్యాకెట్ లను కుమ్మరి జలా చంద్రుడు కుటుంబసభ్యులు అందజేశారు.

# రూ. 43 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణం: ఎమ్మెల్యే ముదునూరి



నరసాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో ఉన్న ఆర్.అండ్.బి రహదారులన్నిటిని పూర్తి చేసితీరుతామని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఆదివారం నర్సాపురం మండలం చిట్టవరం గ్రామం నుండి గొంది మీదుగా జాతీయ రహదారి వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ రెండు కోట్ల రూపాయల నిధులతో ఈరహదారిని పూర్తి చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. నియోజకవర్గంలో ఈఏడాది 6 రోడ్లకు సుమారు 80 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నామని అన్నారు. దీనిలో భాగంగా చిట్టవరం నుండి గొంది మీదుగా జాతీయ రహదారి వరకు స్పెషల్ రిపేరులో ఈరహదారిని నిర్మిస్తున్నామని అన్నారు. లిఖితపూడి నుండి మల్లవరం లంక రోడ్డుకు రెండు కోట్ల రూపాయలు, సీతారాంపురం నుండి కొప్పర్రు పెదపేట వరకు కోటి యాభైలక్షల రూపాయలు, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దనుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు రెండు కోట్ల రూపాయలు, కాళీపట్నం నుండి జగన్నాధపురం వయా పాతపాడు రోడ్డుకు14 కోట్ల రూపాయలు, మొగల్తూరు పడమటిపాలెం కొత్తపాలెం వరకు గల రోడ్ కు 12 కోట్ల రూపాయలు, పీ.నవరసపురం, కె.నవరసపురం వయా వైవిలంక మీదుగా వేడపాడు వరకూ నవరసపురంలో బ్రిడ్జి నిర్మాణంతో పాటుగా 43 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. రామన్నపాలెం ఆర్.అండ్.బి బ్రిడ్జ్ నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఈపనులన్నిటికీ త్వరితగతిన టెండర్లు పిలిచి వేగవంతంగా పనులు పూర్తి చేయటానికి అన్ని చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా శాసనసభ్యులు అన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలోని ప్రతి రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రధాన ఆర్.అండ్.బీ రహదారులన్నీ ప్రభుత్వం పూర్తిచేయడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బొక్కా రాధాకృష్ణ, జేవిఆర్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, పార్టీ మండల అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, చాగంటి సత్యనారాయణ, కోటిపల్లి దొరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, తాడి లక్ష్మణరావు, కోళ్ల శ్రీను, యర్రంశెట్టి శ్రీనివాసరావు, ,కౌరు ధర్మారావు,%అ%మద్దాల శ్రీకృష్ణ ఆంజనేయులు, నక్కా లక్ష్మీనారాయణ,.పేలూరి ప్రసన్న కుమార్, పాలంకి చిన్న, కాకిలేటి ఆనందకుమార్, చల్లా సత్యనారాయణ, పెదపాటి శ్రీను, అంతర్వేది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గజమాల యాత్రను విజయవంతం చేయాలి



నరసాపురం ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : కొపనాతి కృష్ణమ్మ గజమాల యాత్రను ఈనెల 11వ తేదీ శుక్రవారం ఉదయం నిర్వహించనున్నామని కృష్ణ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అగ్నికులక్షత్రియ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని అగ్నికులక్షత్రియ సంక్షేమ సంఘ వర్కింగ్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. పట్టణంలోని11వ వార్డు అగ్నికులక్షత్రియ సంక్షేమసంఘ కమ్యూనిటీ భవనంలో అగ్నికులక్షత్రియ సంక్షేమ సంఘ వర్కింగ్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంతర్వేది గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని నిర్మించిన కొపనాతి కృష్ణమ్మ వంశీయుడు కొపనాతి శ్రీనివాసును ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడుగా నియమించాలని కోరుతూ గత కొన్నేళ్లుగా ఈగజమాల యాత్రను విజయవంతంగా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పెమ్మాడి రాజు, పెమ్మాడి కిరణ్, వాతాడి.రమేష్, కొపనాతి చిన్న, కొల్లాటి ఆది, వోలేటి దేవి, మల్లాడి బాలు, బుష్య సముద్రరావు, నరసింహారావు, రత్నం పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో ఏరులై పారుతున్న కల్తీ నాటుసారా





తూర్పు గోదావరి జిల్లా ప్రజా పాలన ప్రతినిధి: దేవీపట్నం కొత్త అంగళూరు గ్రామంలో రహదారి పక్కనే కిరాణా షాపు పేరుతో అక్రమ మద్యం,కల్తీ సారా,గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. దేవీపట్నం మండలం చివర గ్రామంగా ఉండడం వలన ఈ ప్రాంతంలో ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో దాడులు అరాకొర జరుగుతుండటంతో ఈ గిరిజన ప్రాంతం నందు గుడుంబా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. పోలవరం ప్రాజెక్టు నందు పని చేసే సుమారు 3000 మంది కార్మికులకు నిత్యం కల్తీసారా సరఫరా చేస్తుండటంతో బడుగు జీవుల జీవితాలను కాపుసారా కాటేస్తుంది. ఈ బడ్డీ కొట్టు వద్ద కార్మికులు ఎంతోమంది కాపు సారా తాగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. కిరాణా షాపు వెనుక కావాల్సినంత సారా తాగవచ్చు నని షాపు యజమాని భరోసా ఇవ్వడంతో పోలవరం ప్రాజెక్టు కార్మికులు,యువత మద్యం మత్తుకు బానిసలవుతున్నారు. బ్రతకడానికి పనులు లేక వేరే రాష్ట్రాల నుండి పోలవరం ప్రాజెక్ట్ పనులకు వచ్చినవారిని ఆసరాగా తీసుకుని ఈ సారావ్యాపారులు రెచ్చిపోతున్నారు. కుటుంబ యజమానులు ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తూ ఉండే ఆ రాష్ట్ర మహిళలకు,కుటుంబీకులకు చివరకు కన్నీళ్లే మిగులుతున్నాయి. కొత్త అంగళూరు గ్రామంలో కల్తీసారాతో కొందరు ఆసుపత్రుల పాలవుతుంటే ఇంకొందరు ప్రాణాలు కోల్పోతూ మరి కొందరు మద్యం మత్తులో పోలవరం ప్రాజెక్టు పనుల్లో ఘోరాతి ఘోరమైన ప్రమాదాలకు గురవుతున్నారు. సమీప ప్రాంతమైన పోచమ్మ గండి కొండల్లో నాటు సారా తయారీ కేంద్రాలు అధికంగానే ఉన్నాయి. కాపు సారా పేద ప్రజల ప్రాణాలను తీస్తుందని పలువురు మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఈ అక్రమ మద్యం,సారా వ్యాపారం వలన వందల మంది బలైపోతున్నారని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు దాడులు నిర్వహిస్తున్నప్పటికీ రోజురోజుకు మితిమీరి పోతున్నారు సారా వ్యాపారులు. సీతానగరం మండల కేంద్రం బ్రాందీ షాపుల నుండి కొత్తఅంగుళూరు గ్రామానికి చెందిన బెల్టు షాపులకు మద్యం అనధికారికంగా తరలిపోతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాహనాలపై అతి వేగంగా తరలిస్తున్న సారా వ్యాపారులను అడ్డుకోబోయే యత్నంలో పోలీసులు కొన్నిసార్లు విఫలమైన సందర్భాలు ఎదురవుతున్నాయని ప్రజలు అంటున్నారు. తాగుడుకు బానిసలైన వారికి ఈ కిరానా షాప్ నందు విచ్చలవిడిగా ఖైనీ గుట్కాలతోపాటు... పలు రకాల మత్తు పదార్థాలు దొరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో సారా తాగి ప్రజలు రోగాల బారిన పడుతుంటే కుటుంబాలు వీధిన పడేవి సారా కట్టడికి చర్యలు తీసుకుంటామని కల్తీ సారా రహిత జిల్లాలుగా తీర్చిదిద్దుతాం అంటూ నాయకులు చేసే వ్యాఖ్యలు మాటలకే పరిమితం అయ్యాయి అంటున్నారు ఇక్కడ ప్రజలు. పల్లెల్లో మళ్లీ సారా గుప్పుమంటున్నా బెల్లం, ఈస్ట్ అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. సారాకు బానిసలైన జనం అటు జేబులను ఇటు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజా సంఘాల నుండి వెల్లువెత్తుతున్నాయి. నేటి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దఫ దఫాలుగా మద్యపానం,కల్తీ సారాను నిర్మూలించేందుకు చర్యలు చేపడుతున్నా మరికొన్ని చోట్ల మొలాసిస్ తో నాటుసారాను కాస్తున్నారు. తద్వారా సారా తయారీ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఏదిఏమైనా ఈ కొత్త అంగళూరు ప్రాంతం నందు విచ్చలవిడిగా సారా విక్రయాలు అరికట్టాలని పురుషోత్తపట్నం, సీతానగరం మండల పలు గ్రామాల ప్రజలు,కొత్త అంగలూరు గ్రామం మహిళలు,ప్రాజెక్టు పనుల కోసం వచ్చిన వారి కుటుంబీకులు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



పొన్నూరు ఫిబ్రవరి06( ప్రజా పాలన ప్రతినిధి) :పెదకాకాని మండలం ఉప్పలపాడు గ్రామంలోని హిందూ స్మశాన వాటిక వద్ద గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కటారి వెంకట్ అనే వ్యక్తి విశాఖపట్నం జిల్లా నర్సీపట్నంలో గంజాయి తక్కువ రేటుకు తెచ్చి గంజాయి అవసరం ఉన్నవారికి అధిక ధరకు విక్రయిస్తున్నాడని సిఐ సురేష్ తెలిపారు. అతడిని అరెస్ట్ చేసి, 8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.

# జగన్ కేసుల మాఫీ గురించి మాట ఇచ్చారు.. చేసి చూపించారు

**నరసరావుపేట వైసీపీ కాపు నాయకులు**



నరసరావుపేట. ప్రజాపాలన :తుని ఘటనతో పాటు రాష్ట్రంలో కాపులకు రిజర్వేషన్లు కోసం డిమాండ్లు చేసిన నాయకులపై గత ప్రభుత్వ హయంలో పెట్టిన కేసులను ఉపసంహరిస్తు రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ నరసరావుపేట పట్టణంలోని కాపు నేతలు ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. కాపు రిజర్వేషన్లపై వైసీపీ స్టాండ్ తో పాటు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీడీపీ హయంలో పెట్టిన కేసులను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిన్న ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాపు నేతలు హర్షం వ్యక్తం చేశారు. కేసులు మాఫీ గురించి మాట ఇచ్చి.. చేసి చూపించిన ఘనత జగన్ కే దక్కుతుందని అన్నారు. కాపులకు అండగా నిలబడుతూ ఈబీసీ నేస్తం కింద రూ. 15 వేలు ఇస్తున్న సీఎం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ హయంలో మాత్రమే కాపులకు సముచిత స్థానం లభించింది అన్నారు. కేసుల మాఫీ కోసం కృషి చేసిన శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో వైసీపీ కాపు నాయకులు యన్.కే ఆంజనేయులు , రామిశెట్టి కొండా , పుల్లంశెట్టి శ్రీనివాసరావు , తోట నరసింహారావు , కంచర్ల రామకోటేశ్వరావు , నిమ్మిశెట్టి శ్రీనివాసరావు , నిమ్మిశెట్టి త్రిపరయ్య , ఎమ్ రామకృష్ణ , అచ్చంశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలలో ప్రభుత్వ వైఫల్యం




నరసాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వం విధానాలవల్లే ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు విమర్శించారు. సిపిఎం నాయకుల బృందం రుస్తుంబాద పంచాయతీ మంగలగొట్టుపాలెంలో ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కవురు పెద్దిరాజు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకోసం100 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం కేవలం 12 ఎకరాలను మాత్రమే పూడిక చేసిందని దానిలో కూడా మౌళిక సదుపాయాలు కల్పనలో విఫలమైందని విమర్శించారు. కేవలం సెంటు స్థలం కేటాయించి అందులో చుట్టూ అడుగు స్థలం వదలాలని, ప్రభుత్వం చెప్పిన డిజైన్ లోనే ఇళ్ళనిర్మాణం జరగాలనే షరతుల వల్లే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపలేకపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సెంటు స్థలంలో సెప్టిక్ ట్యాంక్, మెట్ల ల్యాండుకు కూడా సరిపోవడం లేదని కనీసం సెంటున్నర స్థలం పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేటాయించిన100 ఎకరాలలో10 ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభించలేదని అన్నారు. పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఇళ్ళనిర్మాణ వ్యయం పెరిగిన దానికి తగినట్టుగా ప్రభుత్వ సహకారం అందించాలని 5 లక్షల రూపాయలు కనీసంగా అందించకపోతే నిర్మాణం ఎలా చేయగలరని అన్నారు. తక్షణమే నిర్మాణ స్థలాలను పూడ్చాలని డిమాండ్ చేశారు. రోడ్ల సదుపాయాలు లేక లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేకపోతున్నారని పట్టణాన్ని వదిలి మౌలిక సదుపాయాలు లేని మూల ప్రాంతానికి రావాల్సి రావడం వల్లే నిర్మాణాలు ప్రశ్నార్ధకంగా మారాయని అన్నారు. ప్రభుత్వం స్థలాలు చూపించి చేతులు దులుపుకోవడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి సత్యనారాయణ, మంచిలి నీలకంఠం, పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరరావు, మహ్మద్ షానిజాక్ ఖాన్ పాల్గొన్నారు.



# రిలీజ్ వెర్షన్ లో ప్రభాస్ మార్క్ ఛేంజెస్




సినిమా మొత్తం పూర్తయిన తర్వాత రిలీజ్ వెర్షన్ కాపీ చూసి అందులో మార్పులు.. చేర్పులు కోరే హీరోలు టాలీవుడ్ లో కొందరు ఉన్న సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి.. కింగ్ నాగార్జున.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్..పవర్ స్టార్ పవన్ కళ్యాణ్...సూపర్ స్టార్ మహేష్ లాంటి వారు తుది కాపీ ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చూసుకుంటున్నారు. ఎడిటింగ్ వెర్షన్ లో మార్పులు ఏమైనా చేయాల్సి ఉంటే దర్శకుడికి సూచిస్తుంటారు. సినిమాని వీలైనంత ఎక్కువసార్లు చూసుకున్నప్పుడు ఈ ఐడియాలజీ వర్కౌట్ అవుతుంటుంది. ఆ రకంగా సినిమాని దర్శకుడితో పాటు చూసే హీరోలు వీళ్లంతా. ఆ రకంగా సినిమా సక్సెస్ లో హీరోల ఎనాలసిస్ కీలక పాత్ర పోషిస్తోంది.తాజాగా ఆ వరుసలోకి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కూడా చేరారు. ప్రభాస్ కథానాయకుడిగా రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా చిత్రం రాధేశ్యామ్ విడుదలకు సిద్ధమవుతోన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ సినిమా రిలీజ్ వెర్షన్ ప్రభాస్ చూసి మార్పులు కోరినట్లు సమాచారం. స్క్రీన్ ప్లే మరింత క్రిస్పీగా ఉండేలా ఎడిట్ ప్యాటర్న్ లో కొన్ని మార్పులు చేయమని డార్లింగ్ డైరెక్టర్ కి సూచించినట్లు సమాచారం. మరి డార్లింగ్ ఛేంజెస్ ఎక్కడెక్కడ కోరారు? అన్నది తెలియాలి. క్రియేటివిటీ పరంగా ఇలాంటి మార్పులు ఎవరికి ఇబ్బంది కరమైనవి కావు. ఎడిటింగ్ టేబుల్ పై జరిగే మార్పులు కాబట్టి ఆమోదయోగ్యమైనవే.సినిమా నిడివి తగ్గించడానికి వీలైనంత ట్రిమ్ చేయడానికే మేకర్లు ప్రయత్నిస్తుంటారు. అయితే మేకర్ ఐడియాలజీని హీరోలు క్రాస్ చేసి వెళితేనే ఇబ్బంది. ఇప్పటివరకూ చిరంజీవి..బన్నీ కారణంగా ఏ దర్శకుడు ఇబ్బంది పడిన సన్నివేశం లేదు. అయితే మహేష్.. పవన్ తో దర్శకులకు చిన్నపాటి క్రియేటివ్ డిఫరెన్సెస్ తలెత్తిన సందర్భాలున్నాయి. కానీ అవన్నీ అప్పటికప్పుడే క్లియర్ అయ్యాయి. మరి ప్రభాస్ ఇప్పుడే రంగంలోకి దిగారు కాబట్టి మేకర్ పై అతని ఒత్తిడి ఎలా ఉంటుంది? అని తెలియడానికి కొంచెం సమయం పడుతుంది.

# షూటింగ్ షురూ చేసిన మెగాస్టార్



మెగాస్టార్ చిరంజీవి ఇటీవల కరోనా వైరస్ మహమ్మారి తీవ్రత కారణం గా సినిమా షూటింగ్ లకు విరామం చెప్పారు. తాజాగా కరోనా వైరస్ భారీ నుండి కోలుకున్న మెగాస్టార్ చిరంజీవి, గాడ్ ఫాదర్ మూవీ షూటింగ్ లో పాల్గొన్నారు.హైదరాబాద్ లో ఈ చిత్రం షూటింగ్ తాజాగా మొదలైంది. ఈ షూటింగ్ లో నేడు మెగాస్టార్ చిరంజీవి జాయిన్ అయ్యారు. మెగాస్టార్ చిరంజీవి షూటింగ్ లో పాల్గొన్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. మోహన్ రాజా దర్శకత్వం వహిస్తున్న గాడ్ ఫాదర్ చిత్రం లో నయనతార, శ్రియ శరణ్, సత్యదేవ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని %చీం=% సినిమా ఎల్ ఎల్ పి మరియు కొణిదెల ప్రొడక్షన్ కంపనీ లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# సీతమ్మకి లోకల్ బ్రాండ్ అంటేనే మక్కువా?




బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్ ఆర్ ఆర్ ఆర్ రిలీజ్ కి ముందే టాలీవుడ్ లో ఫేమస్ అయిపోతుంది. తనదైన మార్క్ చలాకీతనంతో అందర్ని ఆకట్టుకుంటుంది. ఎన్టీఆర్..రామ్ చరణ్..రాజమౌళి లు మొదటి సినిమాతోనే మంచి స్నేహితులు అయిపోయారు.ఆ కారణంగా యంగ్ టైగర్ తో మరో సినిమా చేయడానికి కూడా అలియా రెడీ అయిన సంగతి తెలిసిందే. కొద్ది రోజులుగా అలియాభట్ తెలుగింట సోషల్ మీడియా యూజర్ ఖాతాల్లో వైరల్ గా మారుతోంది.ఆర్ ఆర్ ఆర్ ప్రమోషన్లో పాల్గొన్న నాటి నుంచి అలియా తెలుగు వారికి సోషల్ మీడియా రూపేనా బాగా దగ్గరైపోయింది. తాజాగా ఈ బ్యూటీ ధరించిన బ్లాక్ పాయల్ ఖండ్ వాలా బ్రాండెడ్ డ్రెస్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచింది.దీంతో ఆ డ్రెస్ వెనుక ఆరాలు మొదలయ్యాయి. బెంగుళూరుకి చెందిన మాధుర్య క్రియేషన్స్ ఈ డిజైన్ తాయారు చేసింది. మొదటగా ఈ సంస్థ ఆభరణాల డిజైన్లకు ప్రసిద్ది. అయితే ట్రెడిషనల్ డిజైన్స్ లో చీరలు..గృహ అలంకరణలోనూ ఫేమస్ అవుతోంది. పేరుకు దేశీ బ్రాండ్ అయినా మాధుర్యలో షాపింగ్ అంటే చుక్కలే. ఆన్ లైన్ లో మాత్రమే విక్రయాలు జరుగుతాయట.టాప్ మోస్ట్ లగ్జరీయిస్ ప్యాషన్స్ బ్రాండ్ పాయల్ ఖండ్ వాలా ఒకటి. సంప్రదాయ అల్లికలు..కుందర్ వర్క్ తో లభించే ఈ డిజైన్స్ కి విదేశాల్లో గిరాకీ ఎక్కువ. విదేశీ డిజైన్స్ కన్నా అలియాకి లోకల్ మేడ్ అంటేనే ఎంతో ఇష్టమని తెలిపింది. చాలా మంది ఫ్రాన్స్ కి చెందిన ఫ్రింజ్ ట్రెండ్ అంటే ఇష్టపడతారు. కానీ నాకు ఆ స్టయిల్ పెద్దగా నచ్చదు. అది తప్ప మిగతా ఫ్యాషన్ ట్రెండ్స్ అన్ని ఫాలోఅవుతానని తెలిపింది. ప్రస్తుతం అలియా భట్ గంగూబాయి కతియావాడిలో నటిస్తోంది . ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా అంచనాలు భారీగా పెరిగాయి

# భారతీయ నటి అని పిలిపించుకోవాలనుందట!



తెలుగు నటి .. తమిళ నటి.. హిందీ నటి అంటూ విడదీసి చూస్తే తనకు నచ్చదని తనను ఆల్ ఇండియన్ యాక్ట్రెస్ గా చూడాలని కోరుకుంటున్నానని ప్రియమణి అన్నారు. ప్రాంతాలతో విభేధాలు తగదని భారతీయ నటిగా గుర్తింపు కావాలని ఆశపడుతున్నట్టు వెల్లడించారు ప్రియా.ఏ నటుడు లేదా నటి అయినా భారతదేశంలో ప్రాంతంతో గుర్తించబడటం సాధారణం. బాలీవుడ్ తారలు అనో తమిళ తారలు అనో.. కన్నడ తారలు అనో పిలుస్తాం కానీ భారతీయ నటీనటులుగా పిలవరు. భారతీయ చలనచిత్ర పరిశ్రమను సాధారణంగా బాలీవుడ్ అని... సౌత్ ఇండియన్ ఇండస్ట్రీ అని గుర్తించడం కూడా సాధారణం.అయితే ఈ విషయంలో ప్రియమణికి అభ్యంతరం ఉంది. సౌత్ ఇండియన్ నటి అని పిలవడం అంత కంఫర్ట్ గా లేదని భావిస్తోందట. మమ్మల్ని దక్షిణాది నటులు లేదా బాలీవుడ్ నటీనటులు అని ఎందుకు పిలుస్తారో నాకు తెలియదు. మేమంతా భారతీయ నటులమే అని ఆమె అన్నారు.ప్రియా ఉద్దేశమేమంటే.. జయప్రద శ్రీదేవి వంటి భారతీయ నటీమణులుగా ముద్ర పడితే అది జాతీయ గుర్తింపు. చాలా మంది నటీనటుల ప్రతిభను అన్ని వేదికలపైనా గుర్తించడం నాకు చాలా సంతోషంగా ఉందని ప్రియమణి అన్నారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో వచ్చిన పాపులారిటీని కొనసాగిస్తూ పాన్ ఇండియా చిత్రాల్లో ప్రియమణికి ఆఫర్లు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఆహాలో ప్రియమణి భామా కలాపం స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే.


# చందమామ కథల్లో విక్రమార్కునిలా పవన్ కళ్యాణ్




పవన్ కళ్యాణ్ చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న హరి హర వీర మల్లు షూటింగ్ వచ్చే నెలలో పునఃప్రారంభించనున్నారు. ప్రస్తుతం ఆయన 17వ శతాబ్దపు యోధుడి పాత్రకు సరిపోయేలా తన జుట్టును పెంచుతున్నాడు. చందమామ కథల్లో యోధుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తారని గుసగుస వినిపిస్తోంది. ఆంగ్లేయులను ఎదుర్కొనే వీరమల్లు రూపం విక్రమార్కుడినే తలపిస్తుందన్న గుసగుసా వైరల్ అవుతోంది. ఈలోగా దర్శకుడు క్రిష్ పవన్ కళ్యాణ్ ని కలిసి స్క్రిప్ట్ లో తాను చేసిన మార్పులను వివరించాడు. సినిమా షూటింగ్ ఆగిపోయాక.. సుదీర్ఘ మహమ్మారి కాలాన్ని సద్వినియోగం చేసుకున్న క్రిష్ ..తన ఆస్థాన రచయితలతో కలిసి స్క్రిప్ట్ ను మంచి ఆకృతిలోకి తీసుకువచ్చారు.షూటింగ్ ని మళ్లీ ప్రారంభించేందుకు భారీ సెట్లు కూడా వేస్తున్నారు. పీరియాడికల్ డ్రామాలో పవన్ కళ్యాణ్ రాబిన్ హుడ్ తరహా పాత్రను పోషిస్తున్నాడు. నిధి అగర్వాల్ అతని ప్రియురాలి పాత్రలో నటిస్తుండగా.. నర్గీస్ ఫక్రీ మరో కీలక పాత్రలో కనిపించనుంది. ప్రముఖ నిర్మాత రత్నం అత్యంత భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని పాన్ ఇండియా కేటగిరీలో నిర్మిస్తున్నారు. తెలుగు-తమిళం-హిందీలో పాన్-ఇండియన్ ప్రాజెక్ట్ గా ఇది విడుదల కానుంది. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# విడాకుల సబ్జెక్ట్ అనగానే చేయాలనుకున్నాను

సుమంత్ హీరోగా నైనా గంగూలీ మరియు వర్షిణి హీరోయిన్స్ గా రూపొందిన చిత్రం 'మళ్లీ మొదలైంది'. ఈ సినిమా ప్రారంభించిన సమయంలోనే అందరి దృష్టిని ఆకర్షించింది. సుమంత్ మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రచారం చేసి సినిమా ను ప్రకటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. మళ్లీ రావా సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న సుమంత్ మళ్లీ మొదలైంది సినిమాతో ఇప్పటికే జనాల్లో ఆసక్తిని కలిగించడంలో సక్సెస్ అయ్యాడు. ఈ సినిమా ను థియేటర్ రిలీజ్ కు ప్లాన్ చేసినా కూడా కొన్ని కారణాల వల్ల ఓటీటీ రిలీజ్ కు వెళ్లాల్సి వచ్చిందని యూనిట్ సభ్యులు ప్రకటించారు. ఈనెల 11న డైరెక్ట్ గా జీ5 ఓటీటీ ద్వారా ఈ సినిమా ను స్ట్రీమింగ్ చేయబోతున్నారు.సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో సుమంత్ మాట్లాడుతూ విడాకుల గురించిన సబ్జెక్ట్ తో ఈ సినిమా కథ ఉంటుందని చెప్పగానే ఓకే చెప్పాను. కథ చెప్పే సమయంలోనే ఆ విషయాన్ని చెప్పడంతో వెంటనే చేయాలనుకున్నాను. కథ విన్న తర్వాత ఈ సబ్జెక్ట్ ను అస్సలు మిస్ అవ్వకూడదు అనుకున్నాను అంటూ సుమంత్ చెప్పుకొచ్చాడు. ఈ సినిమా కోసం అనూప్ మంచి పాటలు ఇచ్చాడు. నేను చేసిన ప్రేమ కథ మొదలుకుని నా ప్రతి సినిమాలో కూడా ఒక సిగ్నేచర్ సాంగ్ ఉంటుంది. ఇప్పుడు ఆ సిగ్నేచర్ సాంగ్ ను మళ్లీ మొదలైంది సినిమాలో కూడా పెట్టినట్లుగా చెప్పుకొచ్చాడు. ఇప్పటికే విడుదల అయిన మళ్లీ మొదలైంది ట్రైలర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఒక సీరియస్ సబ్జెక్ట్ ను ఫన్ స్క్రీన్ ప్లేతో చెప్పినట్లుగా అనిపించింది. కలిసి ఉండటం కష్టం అనిపించిన భార్య భర్తలు విడిపోయిన తర్వాత వారి మానసిక పరిస్థితి ఏంటీ.. ఆ తర్వాత వారి గురించి సమాజంలో అనుకునే మాటలు.. వారి గురించి జనాలు పుట్టించే పుకార్లను గురించి ఈ సినిమాలో చూపించడం జరిగింది. ఈ సినిమాలో సుమంత్ మొదటి భార్య గా వర్షిణి కనిపించగా ప్రియురాలిగా నైనా గంగూలీ నటించింది. రెండో పెళ్లి చేసుకుని కూడా మళ్లీ విడాకులు తీసుకునేందుకు సిద్ధం అయ్యాడు అంటూ ట్రైలర్ లో హీరో పాత్రను చూపించడం జరిగింది. మొత్తానికి చాలా ఆసక్తికరంగా ఎంటర్ టైన్మెంట్ తో కూడిన కథనంతో సినిమా సాగుతుందని ట్రైలర్ తో చెప్పకనే చెప్పారు. కనుక జీ5 లో ఈ సినిమా స్ట్రీమింగ్ అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందేమో చూడాలి.




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com